# నవభూమి
www.navabhoomi.in
5 విజయవాడ బుధవారం 25, జూన్,2025


# మలబార్ డైమండ్స్ ఎగ్జిబిషన్



**దెందులూరు జూన్ 24 నవభూమి** ఏలూరులో మలబార్ డైమండ్ ఎగ్జిబిషన్ మలబార్ గోల్డ్ , డైమండ్స్ నువా మైన్ డైమండ్స్ ' ను ఆవిష్కరించిందిబీ ప్రపంచంలోని అతిపెద్ద , నమ్మకమైన బంగారు , డైమండ్ ఆభరణాల రిటైలర్లలో ఒకటైన మలబార్ గోల్డ్ డైమండ్స్, తమ తాజా నేచురల్ డైమండ్ ఆభరణాల సేకరణ నువా మైన్ డైమండ్ ను మంగళవారం ఏలూరు మలబార్ గోల్డ్ షాప్ లో ఆవిష్కరించారు, ఆధునిక శైలి అభివ్యక్తిని ప్రతిబింబించే ఈ సేకరణలో లగ్జరీకి కొత్త రూపాన్ని డైమండ్స్ అందించనున్నాయి , ఈ సందర్భంగా షోరూం మేనేజర్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ ఈ కలెక్షన్‌లో టు ఇన్ వన్ రింగ్స్, జిప్పర్ స్టైల్ హారాలు, రొటేటింగ్ బాంగిల్స్, ఇటాలియన్ గొలుసులు వంటి సృజనాత్మక ఆభరణాలు ఉన్నాయన్నారు ఉఎల్ ముంబైలోని మలబార్ డైమండ్ డిజైన్ స్టూడియోలో తయారైన ఈ ఆభరణాలు ప్రతి రూపంలో ఆధునికతను ప్రతిబింబిస్తాయని తెలిపారు 0.30 క్యారెట్ కి పైగా ప్రతి డైమండ్‌కి డబుల్ సర్టిఫికేషన్ ఉంటుందన్నారు మలబార్ తమ ప్రత్యేకమైన ప్రామిస్ ద్వారా వినియోగదారులకు పూర్తి పారదర్శకత, జీవితాంతం ఉచిత మెయింటెనెన్స్, పాత బంగారానికి డైమండ్‌లకు వంద శాతం అప్‌ఎక్స్‌చేంజ్ విలువ, 1 సంవత్సరపు ఉచిత బీమా లాంటి సేవలను అందిస్తుందిని చెప్పారు. ఈ కార్యక్రమంలో జైనుద్దీన్ తదితరులు పాల్గొన్నారు

## దెందులూరు మండల వ్యవసాయశాఖ అధికారిగా ఎల్ శ్రీనివాసరాజు



**దెందులూరు జూన్ 24 నవభూమి** దెందులూరు మండల వ్యవసాయ శాఖ అధికారిగా ఎల్ నరసింహరాజు బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం దెందులూరు మండలం వ్యవసాయ శాఖ అధికారిగా పనిచేస్తున్న ధామ వెంకటేశ్వర్లు కొవ్వలిలోని ప్రభుత్వ విత్తనాభివృద్ధి క్షేత్రం ఏవో గా బదిలీపై వెంకటేశ్వర్లు వెళ్లారు. తాడేపల్లిగూడెం వ్యవసాయ పరిశోధనా కేంద్రంలో పనిచేస్తున్న ఎల్ శ్రీనివాసరాజు బదిలీపై దెందులూరు మండల వ్యవసాయ శాఖ అధికారిగా బదిలీపై వచ్చారు ఈ సందర్భంగా శ్రీనివాసరాజును పలువురు ఈ వ్యవసాయ శాఖ అసిస్టెంట్లు స్వాగతం పలికి బొకేను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరాజు మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యంగా అనుగుణంగా పనిచేయడంతో పాటు రైతుల సమస్యలు పరిష్కారం అన్ని ప్రభుత్వ పథకాలు సబ్సిడీలను రైతులు అందే విధంగా బాధ్యతగా పనిచేస్తానని శ్రీనివాస్ రాజు అన్నారు

## టీడీపీ సభ్యత్వానికి గురురాజ్ దేశాయ్ రాజీనామాలి





**ఎమ్మిగనూరు,జూన్ 24 (నవభూమి)** టీడీపీ మండల నాయకులు గురురాజ్ దేశాయ్ తెలుగుదేశం పార్టీ సభ్యత్వానికి మంగళవారం రాజీనామా చేశారు. ఆయన సగృహంలో పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ తన వ్యక్తిగత కారణాలతో తెలుగుదేశం పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు ప్రకటించారు. రాజీనామాల వెనుక అంతర్గత విభేదాలు లేదా నియోజకవర్గంలో పార్టీ నాయకత్వంపై అసంతృప్తి వంటి కారణాలు ఉన్నాయా అనే దానిపై రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది. ఈ పరిణామం ఎమ్మిగనూరు టీడీపీలో బలహీనతను స్పష్టంగా చాటిచెబుతోంది. కీలక సమయంలో ఇంతమంది నాయకులు పార్టీని వీడటం రానున్న ఎన్నికల్లో టీడీపీ అవకాశాలపై గణనీయమైన ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.గురురాజ దేశాయ్ తన తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని రిజిస్టర్ పోస్ట్ ద్వారా టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డికి పంపిస్తున్నట్లు మీడియాకు తెలియజేశారు.ఆయనతోపాటు మాజీ సర్పంచ్ ఎల్ఎల్సీ కాల్వ చైర్మన్ రామన్న గౌడ్, యూత్ నాయకుడు సాదిక్, శివ, ఖలీల్,దానియేలు, ఆయనతోపాటు ఆయన అనుచరులు భారీ ఎత్తున రాజీనామాలు చేశారు.

## మలేరియా మాసోత్సవం సందర్భంగా ర్యాలీ




**కోసిగి జూన్24 (నవభూమి)** కోసిగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం నాడు మలేరియా వ్యతిరేక మాషో త్సవం సందర్భంగా, వైద్యాధికారి రాజ కిరీటి ఆధ్వర్యంలో ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీలో డాక్టర్ రాజకిరిటీ సామాజిక ఆరోగ్య అధికారి నీ . ఈశ్వరమ్మ ఆరోగ్య విస్తరణ అధికారులు శ్రీనివాసులు, ఎల్లప్ప ఆరోగ్య పర్యవేక్షకులు రాముడు, జయమ్మ ,మేల్ ఆరోగ్య కార్యకర్త మల్లికార్జున ఎమ్ ఎల్ హెచ్ పి లు,ఆశాలు , విద్యార్థునీ లు పాల్గొన్నారు .దోమ పుట్టరా దు, దోమ కుట్టరాదు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోండి .వేపాకు పోగా, దోమలకు సెగ నినాదిస్తూది దోమలపై దండయాత్ర ర్యాలీ జరిగింది.పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల దోమలు కుట్టకుండా దోమల ద్వారా వచ్చే వ్యాధుల గురించి వైద్యాధికారి రాజ కిరీటి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.

## ప్రవాసాంధ్రుల భాగస్వామ్యంతో బలపడుతున్న వైస్సార్సీపీ

**అనంతపురం జూన్ 24 నవభూమి** మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై.ఎస్. జగన్మోహన్ రెడ్డిని ప్రవాసాంధ్ర నేతలు తాడేపల్లిలోని పార్టీ క్యాంప్ కార్యాలయంలో ఎన్ఆర్ఐ వింగ్ కో-ఆర్డినేటర్ ఆధ్వర్యంలో కలిశారు.ప్రపంచవ్యాప్తంగా వైయస్సార్సీపీకి మద్దతుగా నిలుస్తున్న ప్రవాస నాయకులు పార్టీ బలోపేతానికి తమ కార్యాచరణ, అభిప్రాయాలు, సూచనలు జగనన్నకు తెలియజేశారు. రాబోయే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా చేయాలన్న సంకల్పంతో పార్టీ బలోపేతానికి పనిచేస్తామని ప్రవాసాంధ్రులు తెలిపారు.అధినేతతో తమను సమన్వయం చేసిన ఆలూరు సాంబశివారెడ్డి కి ప్రవాసాంధ్రులు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సమావేశంలో పాల్గొన్న ప్రవాస నేతలు సుబ్బా రెడ్డి పమ్మీ - యు.ఎస్.ఏ కన్వీనర్, ఇలియాస్ - గల్ఫ్ కన్వీనర్, ఆర్.బి.ఎస్. రెడ్డి - డల్లాస్, యు.ఎస్.ఏ, శేఖర్ రెడ్డి - యు.ఎస్.ఏ, రాజేశ్వర యాదవ్ - యునైటెడ్ కింగ్‌డమ్ ,షేక్ అలీ -కువైట్, షేక్ నసర్ - కువైట్ , నరసింహా యాదవ్ - కువైట్, షేక్ దర్బార్ - ఖతార్, పాల్గొన్నారు.



### సానిగూడెం గాలాయగూడెం గ్రామాల్లో
# పొలం పిలుస్తుంది కార్యక్రమం

◆ పాల్గొన్న ఉద్యానవన శాఖ అధికారి, సంతోష్ బి కరణ్



**దెందులూరు జూన్ 24 నవభూమి** రైతులు తప్పనిసరిగా యాజమాన్య పద్ధతులు పాటిస్తూ ప్రభుత్వ అందిస్తున్న వ్యవసాయ శాఖ ఉద్యానవన శాఖల ద్వారా అందించే పథకాలను సబ్సిడీలను వినియోగించుకుంటూ రైతులు పంటలకు వచ్చే చీడ పీడలపై సూచనలు సలహాలు పాటిస్తూ ముందుకు వెళ్లాలని ఈ వ్యవసాయ శాఖ శాస్త్రవేత్త పణీ, వ్యవసాయ శాఖ ఏ డి ఈ లలిత, ఉద్యానవన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సంతోష్ లు అన్నారు. మంగళవారం దెందులూరు మండలం సానిగూడెం గాలాయగూడెం గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా ఉద్యానవన శాఖ అధికారి బి కరణ్ వ్యవసాయ శాఖ అధికారి ఎల్ శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో రైతులకు పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా నారు మడులు పోసేటప్పుడు చక్కటి యాజమాన్య పద్ధతులు పాటించాలని ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ లను పథకాలను తెలుసుకుంటూ వాటిని సద్వినియోగం చేసుకుంటూ రైతులు ముందుకు వెళ్లాలని సూచించారు ఈ కార్యక్రమంలో సాని గూడెం గ్రామ మాజీ సర్పంచ్ టిడిపి నాయకులు యలమర్తి శీను బాబు, గాలాయగూడెం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పూజారి శ్రీనివాసరావు, సహకార సంఘ బ్యాంకు అధ్యక్షులు పూజారి వెంకటరత్నం నాయుడు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మద్దాల దయానందరాజు,క్లస్టర్ ఇంచార్జ్ ఏనుగు రామకృష్ణ, పూజారి రాజశేఖర్, దోరేపల్లి రమేష్, పూజారి టాగూర్, పూజారి దుర్గారావు, దెందులూరు నియోజకవర్గం నాయి బ్రాహ్మణ




సాధికార సమితి నియోజకవర్గ అధ్యక్షులు కొప్పాక వెంకటేశ్వరరావు (కొండ )వీరంకి రామకృష్ణ, మండల బిజెపి నాయకులు మందూరి బుజ్జి గోపాల్, పలువురు నాయకులు , రైతులు పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా నిమ్మ తోటలో పర్యటించారు రైతులకు అవగాహన కలిగించారు

### గుండుగొలను గ్రామంలో
# జ్వరాలపై అవగాహన ర్యాలీ

**దెందులూరు జూన్ 24 నవభూమి** మలేరియా జ్వరాలపట్ల ఆరోగ్య కార్యకర్తలు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని తద్వారా ప్రజలను చైతన్య పరచాలని అప్పుడే మలేరియా అంతం మనతో సాధ్యపడుతుందని, అప్రమత్తంగా ఉండాలని చలితో కూడుకున్న జ్వరం మలేరియా కావచ్చని అశ్రద్ధ చేస్తే ప్రాణాపాయమని మలేరియా జ్వరాలు వర్షాకాలంలో ముఖ్యంగా గిరిజన ప్రాంతంలో ఎక్కువగా వ్యాప్తి చెందే అవకాశం ఉంది కాబట్టి ప్రజలు మలేరియా జ్వరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని ఏలూరు అసిస్టెంట్ మలేరియా అధికారి జే. గోవిందరావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జాహ్నవి సూచించారు "మలేరియా నివారణ మసొస్తవ" కార్యక్రమంలో భాగంగా స్థానిక భీమడోలు మండలం గుండుగొలను ఆరోగ్య కేంద్రం గుండుగొలను గ్రామంలో మలేరియా జ్వరాల పట్ల తీసుకోవలసిన జాగ్రత్త పట్ల అవగాహన కల్పిస్తూ మనకి ఎక్కువగా హాని చేసే దోమలు మన గృహాలు గృహ పరిసరాలు ఉండే మంచినీటి నిలవ ప్రాంతాల్లో ఆవాసాలు ఏర్పరచుకుని అక్కడే వృద్ధి చెంది డెంగ్యూ దోమ పగటిపూట, మలేరియా దోమ రాత్రిపూట కుట్టి మనకు అనేకమైన అంటు రోగాలు అంటించే చిన్న కీటకమని దోమల నిర్మూలన మనతోనే సాధ్యపడుతుందని ప్రతి ఒక్కరూ వారానికి ఒకసారి నీటి నిల్వ ప్రాంతాన్ని కడిగి మూతలు పెట్టుకోవాలని ముఖ్యంగా డ్రమ్ములు నీళ్ల తోటలు కొబ్బరి బొండాలు ఫ్లవర్ వాసులు పూల కుండీలు ఫ్రిడ్జ్ వెనక బాక్స్ ఎయిర్ కూలర్స్ రుబ్బురోలు వాడేసిన కొబ్బరి బొండాలు టైర్లు ఎక్కువ రోజులు వర్షపు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని , జ్వరం వస్తే అశ్రద్ధ చేయకుండా స్థానిక ఆరోగ్య కేంద్రాన్ని ఆశా కార్యకర్తను ఆరోగ్య కార్యకర్తను సంప్రదించాలని ఆరతి కేంద్రాల్లో డెంగు మలేరియా పరీక్షలు ఉచితంగా చేస్తారని చూసించారు అనంతరం ర్యాలీ నిర్వహించి "మలేరియా అంతం మనతోనే ", దోమల నిర్మూలన మనందరి బాధ్యత ", ఫ్రైడే డ్రై డే " మొదలగు నినాదాలతో ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో





కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఇందిరా హెల్త్ ఎడ్యుకేటర్ మధుబాబు హెల్త్ సూపర్వైజర్ రామకృష్ణ హెల్త్ అసిస్టెంట్స్ మేకా శ్రీనివాసరావు, రాజు ఆరోగ్య కార్యకర్తలు %ూఌజ% సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

### జర్నలిస్టులను క్రీడలలో
# భాగస్వామ్యం చేయాలన్నదే:జేశాప్ లక్ష్యం

◆ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్
◆ ఏకగ్రీవంగా జిల్లా కమిటీ ఎంపిక
◆ అనంతపురం జిల్లా అధ్యక్షుడిగా కోనంకి రవితేజ



**అనంతపురం జూన్ 24 నవభూమి** జర్నలిస్ట్ లను క్రీడలలో భాగస్వామ్యం చేయాలన్నదే జేశాప్ లక్ష్యమని జేశాప్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ పేర్కొన్నారు..అనంతపురం జిల్లా జేశాప్ (జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ )మహాసభను అనంతపురం నగరంలోని ఆర్.అండ్.బి అతిథి గృహంలో మంగళవారం నిర్వహించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్, జిల్లా ఇంచార్జ్,రాష్ట్ర కమిటీ సభ్యులు మోహన్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా అనంతపురం, సత్యసాయి కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షులుగా రేపటి రామాంజనేయులు, జిల్లా అధ్యక్షులుగా కొనంకి రవితేజ,జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎస్.చంద్రమోహన్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా శివ ప్రసాద్ అనంతపురం, కేశవ నాయుడు,కోశాధికారిగా ఏళ్ల సాయి కుమార్, కార్యదర్శులు గా కుల్లాయప్ప,జాయింట్ సెక్రటరీ శివ,రవి,విజయ్,ఆర్గనైజింగ్ సెక్రటరీ గుత్తి నాగేంద్ర,ఈసీ మెంబర్లుగా సుధీర్ ,దాదు,కేశవ,ఉపేంద్ర, రవీంద్ర లను ఎంపిక చేశారు.ఈ సందర్భంగాజేశాప్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటరెడ్డి లు మాట్లాడుతూ 2011 వైజాగ్ లో జేశాప్ ప్రారంభం అయినదన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి 13 జిల్లాలలో జేశాప్ కమిటీ లు ఏర్పాటు చేసి క్రీడా జర్నలిస్ట్ లను ప్రోత్సహించడం జరుగుతోందన్నారు.ఇప్పటి వరకు వైజాగ్, కాకినాడ,అనంతపురం, గుంటూరు విజయవాడలలో రాష్ట్ర స్థాయి జర్నలిస్ట్ క్రికెట్ టోర్నీలు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు.జిల్లా గౌరవ అధ్యక్షులు రేపటి రామాంజనేయులు మాట్లాడుతూ నిత్యం పని ఒత్తిడికి గురి అయ్యే జర్నలిస్ట్ లకు ఉపశమనం కలిగించేందుకు జేశాప్ ఆధ్వర్యంలో క్రీడాపోటీలు ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు.జిల్లా అధ్యక్షులు రామారావు మాట్లాడుతూ జిల్లాలోని ప్రరి జర్నలిస్ట్ లను జేశాప్ లో భాగస్వామ్యం చేసి వారి ఆసక్తి మేరకు ఆయా క్రీడలలో భాగస్వామ్యం చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.



## ఎపి డబ్ల్యుజెయు జిల్లా అధ్యక్షులకు సత్కారం





**అమలాపురం. జూన్ 25.(నవభూమి ప్రతినిధి )** అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎ పి డబ్ల్యు జె యు ప్రింట్ మీడియా ఆధ్యక్షులుగా ఎం ఎన్ వి ప్రసాద్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు గా కొర్లపాటి ప్రదీప్ నియమితుల అయిన సందర్భంగా ఆంధ్ర తెలంగాణా ఐక్య కాపునాడు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కె బి ఆర్ నాయుడు సారధ్యంలో మంగళవారం అమలాపురం లో ఘనంగా సన్మానించారు. నూతన జిల్లా అభివృద్ధికి మీడియా ప్రాముఖ్యత ఎంతో అవసరమని సేవాదృక్పధంతో నూతనంగా ఎన్నికైన మీడియా నాయకులు పనిచేయాలని వారు సూచించారు. మీడియా మిత్రులందరిని కలుపుకుని అభివృద్ధి పనులకు ముందుండి జిల్లా అభి వృద్ధికి తోడ్పడనున్నట్టు సన్మానగ్రహితులు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆంధ్ర తెలంగాణా ఐక్య కాపునాడు అధ్యక్షుడు పెబ్బిరెడ్డి శ్రీవెంకటేశ్వర రావు రైతునాయకులు సలాది వెంకటానందం యెరుబండినాని పత్తి సాంబశివరావు పోలిశెట్టి దొరబాబు అరంపల్లి ముత్యాలు నక్కా శ్రీ హరి అట్టడి రవికుమార్ పోలిశెట్టి దొరబాబు నల్లా విష్ణుమూర్తి కె వి రత్నాలు గోకరకొండ గంగన్న స్వామినాయుడు గారపాటి పండుబాబు అప్పన రామకృష్ణ రెడ్డి బాబు కల్వకొలను వెంకటేశ్వర రావు కొండేపూడి సత్యనారాయణ రంబాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్ర గడ్డ నుండి అక్రమంగా ఇసుక తరలింపు



**కోసిగి, జూన్ - 24 (నవభూమి):**కోసిగి మండల పరిధి అగసనూరు గ్రామం వద్ద తుంగభద్ర నదిలో ఆంధ్ర గడ్డ వైపు నుండి కర్ణాటక రాష్ట్రంలో తమాపూర్ గ్రామానికి చెందిన కొంత మంది వ్యక్తులు అక్రమంగా ఇసుకను కర్ణాటక కు తరలిస్తున్నారు. ఈ సందర్భంగా అగసనూరు గ్రామానికి చెందిన వ్యక్తులు మాట్లాడుతూ ఇలా అక్రమంగా ఇసుక తరలిస్తే రాబోయే తరానికి ఇసుక అనేది ఉండకుండా పోతుందని వారిని నిలువరిందానికి చేస్తున్నా కూడా అక్రమంగా ఇసుక తరలిస్తూనే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. తుంగభద్ర నది నుండి ఇసుక అక్రమ తరలింపును తక్షణమే పోలీసులు ,అధికారులు అరికట్టాలని గ్రామస్తులు తెలిపారు. ఆంధ్ర, కర్ణాటక ప్రాంతాలకు చెందిన వారు అక్రమంగా ఇసుక తరలిస్తే అలాంటి వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు సమీక్షలో ఎంపి అంబికా లక్ష్మీనారాయణ

**అనంతపురం జూన్ 24 నవభూమి** స్వర్ణాంధ్రప్రదేశ్ సాధన దిశగా ఏర్పడిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర ఐటీ మంత్రి నారా లోకేష్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బి.జె.పి అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఆధ్వర్యంలో అమరావతిలో నిర్వహించిన సుపరిపాలనలోతొలిఅడుగు సమీక్షా సమావేశంలో ఎన్డీఏ పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులతో కలిసి పాల్గొన్నాను.ఈ సమావేశంలో ప్రభుత్వ పరంగా, పార్టీ పరంగా తీసుకోవలసిన కీలక అంశాలపై ముఖ్యమంత్రి విలువైన సూచనలు చేశారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా, రాబోయే రోజుల్లో మేం అందరం ఐక్యంగా పనిచేస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.





# రఘుకుల తిలక రారా పాట పాడిన గాయకుని సన్మానించిన కోన రఘుపతి



**బాపట్ల - నవభూమి :** బాపట్లలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ డిప్యూటీ స్పీకర్ , వైఎస్ఆర్సిపి పీఏసీ సభ్యులు బాపట్ల జిల్లా సాధకుడు మన నాయకుడు కోన రఘుపతి ఆయన నివాసంలో తెలుగుప్రజలకు ఎంతో ఆనందాన్నిచ్చిన రఘుకుల తిలకా రారా అనే పాటను పాడిన గాయకుడు పసుపులేటి కొండల స్వామిని అభినందించి ఆయనను ఘనంగా సన్మానించారు. పసుపులేటి కొండల స్వామి మన బాపట్లలోని కర్లపాలెం స్థానికుడైనందుకు ఎంతో గర్వకారణమని ఆయనకు నా సహాయసహకారం ఎల్లప్పుడూ ఉంటాయని కోన రఘుపతి తెలియజేశారని బాపట్ల జిల్లా వైఎస్ఆర్సిపి దివ్యాంగుల భాగం అధ్యక్షులు , సంచారజాతుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్లా రామయ్య విలేకరులకు తెలియపరుస్తూ మాట్లాడుతూ మా మామయ్య పసుపులేటి కొండల స్వామి చిన్నప్పటి నుంచి ఇప్పటివరకు 55 మధురమైన పాటలు పాడారని ఇలాంటి మంచి పాటలు ఎన్నో పాడటానికి మన సినీదర్శకులు , మన రాష్ట్రంలో ఉన్న ప్రజలందరూ కూడా సదవకాశం కల్పించాలని ఈ సందర్భంగా చల్లా రామయ్య కోరారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా వైసిపి పార్టీ ఉపాధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కొక్కిలిగడ్డ చెంచయ్య, బాపట్ల మండల వైసిపి అధ్యక్షులు మరుప్రోలు కొండలురెడ్డి, బాపట్ల వైసిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు జోగి రాజా , బాపట్ల సంచార జాతుల నాయకులు పసుపులేటి సాంబయ్య, చల్లా కొండలు, కత్తుల జార్జి, పసుపులేటి ఏడుకొండలు , కత్తుల గోపి, బాపట్ల వైసిపి సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణి స్త్రీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

**డిఎంహెచ్ఓ డా. ఈ బి దేవి**




**అనంతపురం జూన్ 21 నవభూమి** జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేయుచున్న వైద్య అధికారులకు గర్భిణి స్త్రీ ల ఆరోగ్యం పై ఇంటిగ్రేటెడ్ హై రిస్క్ ప్రెగ్నెన్సీ మేనేజ్మెంట్ ప్రోటోకాల్స్ పై శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగినది .ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం మాతృ మరణములు శిశు మరణములు నివారించడమే నని శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి తెలియజేశారు. ఈ కార్యక్రమమునకు జిల్లా వ్యాప్తంగా ఉన్న పీహెచ్సీ వైద్యాధికారులు ,అర్బన్ వైద్యాధికారులు హాజరు కావడం జరిగినది. ఈ కార్యక్రమమునకు వైద్య శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ కామేశ్వర ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరు కావడం జరిగినది. ఈ కార్యక్రమంలో హై రిస్క్ ప్రెగ్నెన్సీలు ఎలా నివారించాలి అని విపులంగా శిక్షణ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమములో డిస్టిక్ ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ పి యుగంధర్ సిబ్బంది డి ఎస్ వి రాజు డిస్టిక్ మేనేజర్ వ్యాక్సిన్స్ స్టోర్, శ్యాముల్ ఎస్తేర్ రాణి ప్రమీల సి సుబ్రహ్మణ్యం హాజరు కావడం జరిగినది.

## ఎస్డబ్ల్యూపిసి షెడ్ల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

**వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**



**అనంతపురం, జూన్ 24 నవభూమి** జిల్లాలో ఎస్డబ్ల్యూపిసి షెడ్ల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి పంచాయతీ సెక్టార్, తదితర అంశాలపై సంబంధిత శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓలు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఆయా శాఖల మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 526 ఎస్డబ్ల్యూపిసి షెడ్లు ఉండగా, అందులో 522 షెడ్లు పని చేస్తుండగా, మిగిలిన 4 షెడ్లు పని చేయడం లేదని, వాటిని కూడా పూర్తిగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎస్డబ్ల్యూపిసి షెడ్లు లేని గ్రామ పంచాయతీలలో వాటిని ఏర్పాటు చేయాలన్నారు. గ్రీన్ అంబాసిడర్లకు గ్రీన్ గార్డ్స్ కి పేమెంట్ పూర్తిగా చెల్లించాలన్నారు. మొత్తం ఎస్డబ్ల్యూపిసి షెడ్లలో ఇంకా 72 చోట్ల విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడం, 10 చోట్ల వాటర్ కనెక్షన్లు అందించడం, రోడ్డు కనెక్టివిటీ 8 చోట్ల పెండింగ్ ఉందని, వీలైనంత త్వరగా వాటిని కల్పించాలని ఆదేశించారు. ఆయా షెడ్లలో గార్బేజ్ ట్రాన్స్పోర్ట్ వాహనాలు, వర్మీ బెడ్డింగ్, వర్మీ ప్రొడక్షన్ పెండింగ్, వర్మీ అమ్మకాల పెండింగ్ లను వేగవంతంగా పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జి.ఎస్.డబ్ల్యు.ఎస్ అంశాలకు సంబంధించి మన మిత్ర క్యాంపెయిన్ లో హౌస్ హోల్డ్ పెండింగ్ వెంటనే పూర్తి చేయాలని, మండల, పట్టణ ప్రాంతాల్లో సిటిజన్ ఈకేవైసి, ఎన్పీసిఐ స్టాటస్ లకు సంబంధించిన పెండింగ్ వేగవంతంగా చేపట్టాలన్నారు. ఇనాక్టివ్ లబ్ధిదారులకు సంబంధించి స్కూల్ చిల్డ్రన్ - మదర్ ఎన్పీసిఐ రిపోర్ట్ పెండింగ్ ఉండరాదని, తల్లికి వందనం ఈకేవైసీకి సంబంధించి మదర్ ఈకేవైసీ పెండింగ్, తల్లి తొలగింపు, పిల్లల తొలగింపు ప్రక్రియలను పెండింగ్ లేకుండా పూర్తి చేయాలన్నారు. సచివాలయ ఉద్యోగుల బయోమెట్రిక్ అటెండెన్స్ కు సంబంధించి 100 శాతం అటెండెన్స్ నమోదయ్యేలా పురోగతి తీసుకురావాలన్నారు. జి.ఎస్.డబ్ల్యు.ఎస్ అంశాలకు సంబంధించి పెండింగ్ సకాలంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

## విద్యార్థులకు మాదక ద్రవ్యాలుపై అవగాహన

**కోసిగి.జూన్24 (నవభూమి)** అంతర్జాతీయ మాదక ద్రవ్య వ్యతిరేఖ దినోత్సవ సన్నాహాలలో" భాగంగా భారత దేశ ప్రధాని నరేంద్ర మోడి మరియి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు "నాసా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంను విజయవంత చేయాలని కర్నూలు జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శ్రీమతి శ్రీదేవి మరియు కర్నూలు జిల్లా ఎక్సైజ్ సూపరింటిండెంట్ సుధీర్ బాబు ఆదేశించగా "యువతలో మాదకద్రవ్యాలను సేవించడం వల్ల కలిగే అనార్థాలు మరియు వాటికి దూరంగా ఉండుటకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చట్టాలు- శిక్షలు" గురించి కోసిగి ప్రొహిబిషన్ %౮% ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ గారు మరియు వారి సిబ్బందితో కలిసి కోసిగి మండలం నందు గల ఏపీ మోడల్ స్కూల్ నందలి విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోసిగి ప్రొహిబిషన్ , ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పి. భార్గవ రెడ్డి మరియు సబ్-ఇన్స్పెక్టర్లు బి. కార్తీక్ సాగర్, కే. నాగేంద్రబీ కానిస్టేబుల్స్ మునిరంగడు, భరత్, తిక్కయ్య, కోసిగి ఎ.పి మోడల్ స్కూల్ ఇన్చార్జ్ ప్రిన్సిపల్ మరియు స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు, మెంటార్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయిణులు పాల్గొన్నారు.




# ప్రజల శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎవ్వరినీ ఉపేక్షించం

◆ దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ స్పష్టీకరణ





**దెందులూరు జూన్ 24 నవభూమి** దెందులూరు నియోజవర్గ పరిధిలోని గ్రామాల్లో ప్రశాంత వాతావరణాన్ని చెడగొట్టాలనే కుట్రలతో,ప్రజల శాంతిభద్రతలకు ఎవరైనా సరే విఘాతం కలిగిస్తే వారిని ఉపేక్షించమని దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారు స్పష్టం చేశారు. దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో, అలాగే ఏలూరు లోని జెడ్పీ అతిథి గృహం వద్ద మంగళవారం ఉదయం దెందులూరు నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించిన దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారు సత్వరమే వాటిని పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.. పెదవేగి సర్కిల్ ఇన్స్పెక్టర్ చిన్నం రాజశేఖర్ తో ఫోన్లో మాట్లాడుతూ "గ్రామాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ఉద్దేశపూర్వకంగా గొడవలు సృష్టిస్తున్న వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు చేపట్టాలని" దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గారు సూచించారు. ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారూ మాట్లాడుతూ "దెందులూరు నియోజకవర్గంలో గత ఐదేళ్లపాటు వైసీపీ నాయకులు చేసిన అవినీతి అక్రమ పాలన నుంచి ప్రజలకు విముక్తి లభించి ఏడాది కాలం పూర్తయిందని, ఈ ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పాలనతో ప్రజలంతా ఎంతో ప్రశాంతంగా సంతోషంగా జీవిస్తున్నారని అన్నారు. అయితే ప్రజల ప్రశాంతమైన జీవనాన్ని చూసి ఓర్వలేక కొందరు వైసీపీ అల్లరి మూకలు ఉద్దేశపూర్వకంగానే గ్రామాల్లో అలజడులు సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకుని నిత్యం ఏదో ఒక రకంగా గొడవలు చేస్తున్నారని, అదే విధంగా గ్రామాల్లో గంజాయిని సైతం ప్రోత్సహించేలా కొందరు అసాంఘిక శక్తులు ప్రయత్నాలు చేస్తున్నారని, గంజాయి వంటి మాదకద్రవ్యాలకు ఎవరూ బానిస కాకూడదని సూచించారు. గంజాయి అమ్మకాలు, రవాణా చేసిన, వినియోగించిన అటువంటి వారిని కూటమి ప్రభుత్వం ఉపేక్షించదని స్పష్టం చేశారు. ఇప్పటికే గత వైసీపీ ప్రభుత్వంలో తప్పులు చేసిన ఎంతో మంది ఆనాటి మంత్రులు, ఎమ్మెల్యేలు ఏపీఎస్ అధికారులు సైతం ఈరోజు జైలు జీవితం గడుపుతూ లోలోపల పశ్చాత్తాప పడుతున్నారని, కొందరు తమ సొంత గ్రామాలు వదిలి కూడా పారిపోయారని, తప్పు చేసిన ఎవ్వరిని కూటమి ప్రభుత్వం విడిచి పెట్టదని అన్నారు. మరోసారి అటువంటి నేరాలోచనలు కలిగిన వైసిపి నాయకుల కుట్రల్లో భాగం అయ్యి ఎవరూ కూడా వారి జీవితాలు నాశనం చేసుకోకుండా, అప్రమత్తంగా ఉండాలని, కాదని ఎవరైనా హద్దు దాటితే చర్యలు చట్టప్రకారం కటినంగా ఉంటాయని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ స్పష్టం చేశారు.

# మహిళలు,చిన్నపిల్లలపై అఘాయిత్యాలకు పాల్పడే వారిని ఉపేక్షించేది లేదు

◆ ప్రతి జిల్లాలో వన్ స్టాప్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నాం

◆ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ



**నెల్లూరు,జూన్ 24,(నవభూమి)::** మహిళలు, చిన్నపిల్లలపై అఘాయిత్యాలకు పాల్పడే వారిని ఉపేక్షించేది లేదని,అంతేకాకుండా కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ శ్రీమతి రాయపాటి శైలజ పేర్కొన్నారు. ఇటీవల ఇందుకూరుపేట మండలం,కుడితిపాలెం కాకర్ల దిబ్బలో పది సంవత్సరముల బాలిక చెంచమ్మపై అమానుషంగా వాతలు పెట్టడం జరిగింది,అలాగే కనుపర్తిపాడు వద్ద ఎనిమిది సంవత్సరాల బాలికపై జరిగిన అఘాయిత్యాలకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిశీలన నిమిత్తం స్థానిక అపోలో హాస్పిటల్,ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో బాధితులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ పరామర్శించారు. అదేవిధంగా ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో ఉన్న వన్ స్టాప్ సెంటర్ ను తనిఖీ చేశారు. అనంతరం స్థానిక రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో పాత్రికేయుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ 10సంవత్సరంలో చంచమ్మను వారి తల్లిదండ్రులు ఉపాధి నిమిత్తమై దూర ప్రదేశానికి వెళుతూ తెలిసిన వారి దగ్గర ఉంచడం జరిగిందని,అయితే వారి పక్కింట్లో సెల్ ఫోన్ దొంగతనం జరిగిందనే నేపథ్యంలో మూఢనమ్మకాలకు పోయి జ్యోతిష్యులు (అంజనం వంటి వాటిని) మాట విని పక్కింట్లోని చిన్న పాప దొంగిలించిందని, అభూత కల్పనని సృష్టించి ఆ అమ్మాయిని చిత్రహింసలు గురి చేయడం జరిగిందన్నారు. దీనిపై అయిదుగురు నిందితుల్లో నలుగురిని గుర్తించి అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా కనుపర్తిపాడులో జరిగిన అగైత్యానికి సంబంధించి నిందితుడిని తక్షణమే పోలీసులు పట్టుకోవడం జరిగిందని,ఈ విషయంలో చిన్నారి బాలిక చూపిన తెగువ అభినందనీయమని తెలిపారు. చిన్నప్పటినుండే చిన్నపిల్లలకు బాడ్ టచ్,గుడ్ టచ్ పై అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఫోక్సో చట్టం చాలా కఠినమైనదని అన్నారు. నిందితులను శిక్షించే విషయంలో రాజకీయాలకతీతంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి జిల్లాలో వన్ స్టాప్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని అక్కడ బాధితులకు అవసరమైన కౌన్సిలింగ్,అవగాహన ఇప్పించడం జరుగుతుందన్నారు. ఇందుకూరుపేటలో జరిగిన ఘటనపై బాధితురాలు చెంచమ్మను అన్ని విధాల ఆదుకోవడం జరుగుతుందని సంబంధిత శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి తెలిపారు అన్నారు. సంఘటన జరిగిన వెంటనే స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు అందించి మెరుగైన వైద్య సేవలు కోసం అపోలో ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు. ఆమె అభివృద్ధికి అన్ని విధాల సహకరించడం జరుగుతుందని శాసనసభ్యులు ప్రశాంతి తెలిపారు అన్నారు. ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ ఏమి చూస్తూ మిన్నకుండిపోదని, నిందితులపై అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడి ఎస్పిడిహేనా సుజనా,పలుశాఖ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణదుర్గంలో స్టాంపుల ట్యాంపరింగ్




**అనంతపురం జూన్ 24 నవభూమి బ్యూరో** అనంతపురం జిల్లా కళ్యాణ్ దుర్గం నియోజవర్గంలో మీసేవ నిర్వహిస్తున్న బోయ ఎర్రప్ప అలియాస్ బాబు గత ఐదు సంవత్సరాల నుంచి స్టాంపు వెండర్ గా ఉంటూ కోట్ల రూపాయల అవినీతికి పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. కళ్యాణ్ దుర్గం నియోజవర్గం ఎమ్మెల్యే అమిలినేని చంద్రబాబు కు చెందిన ఎస్ ఆర్ సి కన్స్ట్రక్షన్ కంపెనీ అంతర్గత ఆడిట్లో 70 లక్షలు ఫ్లాట్ చేసినట్లు ఎస్ఆర్సి కంపెనీవారు అనంతపురం నగరంలోని రెండవ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో కోట్ల కుంభకోణం వెలుగులోకి వచ్చింది. బ్యాంకులకు, కోర్టులకు, రియల్ ఎస్టేట్ చేసి వ్యాపారస్తులు, భూములమ్మే రైతులకు బ్యాంకు మేనేజర్లు, కోర్టు లాయర్లు రిజిస్ట్రేషన్స్ చేయాలన్న సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో భూములు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్న స్టాంపులు కచ్చితంగా అవసరం. ఈ నేపథ్యంలో కళ్యాణ్ దుర్గం పట్టణానికి చెందిన ఎర్రప్ప భార్య కట్టా భారతి పేరుతో స్టాంపు వెండర్ గా లైసెన్సు తెచ్చుకొని మీ సేవలో రైతులకు, సంస్థలకు, రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు అమ్ముతున్నారు. అయితే ప్రభుత్వం ఇచ్చే కమిషన్ తో సరిపెట్టుకోకుండా షార్టు పీరియడ్ లోనే కోట్లు సంపాదించాలనే ఉద్దేశంతో వంద రూపాయలు స్టాంపులను లక్ష రూపాయలు స్టాంపులుగా ట్యాంపరింగ్ చేసి విక్రయిస్తున్నారు. ఎస్ఆర్సి ఇన్ఫ్రాస్ట్రక్చర్ కంపెనీ ఆడిట్లో అధికారులు తనిఖీలు చేపట్టగా 70 లక్షలు మోసం చేసినట్లు వారు ఫిర్యాదు చేశారు. దీంతో మీసేవ కేంద్రాన్ని అదుగుతున్న బోయ ఎర్రప్ప అలియాస్ బాబు అతనికి సహకరించిన వ్యక్తి మోహన్ బాబును అనంతపురం నగరంలోని రెండవ పోలీస్ స్టేషన్లో పోలీసులు అరెస్టు చేశారు. దాదాపు ఐదు సంవత్సరాల పాటు ఇలాంటి మోసాలకు పాల్పడుతూ కోట్ల రూపాయలు ఎర్రప్ప దండుకున్నట్లు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. అనంతపురం జిల్లా కళ్యాణ్ దుర్గం పట్టణంలో స్టాంపుల్లో ఇంత కుంభకోణం జరుగుతుంటే జిల్లాలో రాష్ట్రంలో ఎన్ని వేల కోట్ల రూపాయల అవినీతి జరుగుతుందోనని ప్రజలు బాహాటంగా చర్చించుకుంటున్నారు. అలాగే జిల్లాలోని పలు మండలాలకు , పలు నియోజవర్గాలకు, సబ్ రిజిస్టర్ స్టాంప్ వెండర్లకు నకిలీ స్టాంపులు అమ్ముతూ ఎర్రప్ప కోట్లు సంపాదించారని విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఎంతోమంది ఉద్యోగులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు , రైతులు, కోర్టుకు వెళ్లే వ్యక్తులకు , జిల్లాలోని పలు సంస్థలకు టాంపరింగ్ స్టాంపులను అమ్ముతూ ఎర్రప్ప మోహన్ బాబులు ప్రజలను మోసం చేస్తూ కోట్ల రూపాయలు గడిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. మీసేవ ముసుగులో ఇలాంటి అక్రమ వ్యాపారాలకు పాల్పడుతూ అమాయక ప్రజలను రైతులను, రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులను మోసం చేస్తూ ఇలాంటి నిర్వాహకులు ముందుకు వెళ్తున్నట్లు తెలుస్తోంది. వీటిపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తే కోట్ల రూపాయలు అవినీతి బయటపడే అవకాశం లేకపోలేదు. ఈ నిర్వాహకుడు చేసిన పనికి ప్రభుత్వ ఆదాయం కు నష్టం కలుగుతోంది. ప్రభుత్వ ఆదాయానికి ఈ నిర్వాహకుడు మోసం చేశారు. ఎస్ఆర్సి ఇన్ఫ్రా డెవలపర్స్ కంపెనీ కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే కి సంబంధించి ఉండడంతో ఆ కోణంలో ప్రజలు పార్టీ వర్గాలు వివిధ కోణాలలో రకరకాలుగా చర్చించుకోవడం గమనా ర్హం.




## శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తికి నూతన బస్సులు కేటాయించండి



**అనంతపురం. జూన్ 24 నవభూమి** భగవాన్ శ్రీ సత్య సాయి బాబా పుట్టపర్తి జిల్లా కేంద్రానికి నూతన ఆర్టీసీ బస్సులు అదనంగా మంజూరు చేయాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి రాష్ట్ర ఆర్టీసీ రవాణా క్రీడల శాఖ మంత్రి మండ్లి పల్లి రాంప్రసాద్ రెడ్డిని ప్రత్యేకంగా కోరారు. విజయవాడ అమరావతి రాజధాని లోని రాష్ట్ర సచివాలయం లో ఉన్న ఆర్టీసీ రోడ్డు రవాణా క్రీడల శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డిని మంగళవారం అయన ఛాంబర్ లో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. పుట్టపర్తి నియోజకవర్గం సత్యసాయి జిల్లాకు ప్రధాన నడి కేంద్రంగా ఉందని గుర్తు చేశారు. జిల్లా కేంద్రమైన పుట్టపర్తికి అనేకమంది ఇతర ప్రాంతాల నుంచి దేశ విదేశాల నుంచి భక్తులె కాకుండా ప్రజల సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టరేట్కు ఎస్పీ కార్యాలయానికి హాజరవుతారని రవాణా సౌకర్యం కోసం అదనంగా నూతన ఆర్టీసీ బస్సులను కేటాయించి ఈ ప్రాంత ప్రజలకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే ప్రత్యేకంగా మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. కాకుండా ఈ ఏడాది నవంబర్ మాసంలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 100 వ జయంతోత్సవాలు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని ఆ బాబా వేడుకలకు పుట్టపర్తికి సుమారు పది లక్షల మందికి పైగా భక్తులు విచ్చేసి అవకాశం ఉందని అందుకు తగ్గట్లుగా ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేయాలని ప్రత్యేకంగా ఎమ్మెల్యే విన్నవించారు. అదేవిధంగా బాబా మహా సమాధి దర్శనం కోసం వచ్చే వృద్ధుల సౌకర్యార్థం రెండు విద్యుత్ బ్యాటరీ వాహనాలను సమకూర్చాలని కోరారు. అదేవిధంగా 2014 నుంచి 2019 వరకు కొనసాగిన అప్పటి టిడిపి ప్రభుత్వ హయాంలో అప్పటి మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి గారి ప్రత్యేకత కొత్తచెరువులో మంజూరైన ఇండోర్ స్టేడియం నిర్మాణ పనులు విధులు లేక అర్ధాంతరంగా ఆగిపోయాయని ఈ కూటమి ప్రభుత్వంలో వాటికి నిధులు కేటాయించి త్వరగా పూర్తిచేసేలా చూడాలని క్రీడల శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డిని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కోరారు. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కోరిన సమస్యలు తప్పకుండా అమలయ్యేలా చూస్తానని మంత్రి రాంప్రసాద్ రెడ్డి హామీ ఇచ్చారు. కొత్త చెరువులో ఇండోర్ స్టేడియం పూర్తి చేసే విధంగా నిధులు మంజూరు చేస్తామని తెలిపారు అంతేకాకుండా పుట్టపర్తి అభివృద్ధికి తమ శాఖ నుంచి తగిన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అందుకు తగిన నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

## గుడ్, బ్యాడ్ టచ్, మహిళలపై జరుగుతున్న నేరాలపై విద్యార్థులకు అవగాహన


**చీరాల 1టౌన్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు**






**బాపట్ల - నవభూమి :** జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు మంగళవారం జిల్లా పోలీస్ అధికారులు వారి పరిధిలోని పాఠశాల, కళాశాలల విద్యార్థిని విద్యార్థులకు, శక్తి మొబైల్ యాప్ ఆవశ్యకత, బాల్య వివాహాల నిషేధ చట్టం, సైబర్ నేరాలు, ఫోక్సో చట్టాలు ఇతర మహిళా సంబంధిత నేరాలపై అవగాహన కల్పించారు. దానిలో భాగంగా చీరాల 1టౌన్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు స్థానిక మహిళా డిగ్రీ కళాశాలలోని 200 మంది విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జీవితంలో ఎలా ముందుకు వెళ్లాలో దానికి కావలసిన స్ఫూర్తినిస్తూనే అదే సమయంలో భవిష్యత్తులో అనుకోని అపద ఎదురైతే ఏ విధంగా ఎదుర్కోవాలి, ఏ విషయాన్ని ఎవరితో పంచుకోవాలి, మొదట ఎవరికీ చెప్పాలి, పోలీసులు సహాయం ఎలా తీసుకోవాలి అనే విషయాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. గుడ్ టచ్ గురించి, బ్యాడ్ టచ్ గురించి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మహిళలు, విద్యార్థినిలు అత్యవసర పరిస్థితుల్లో శక్తి మొబైల్ యాప్ ను వినియోగించుకొని పోలీస్ శాఖ తక్షణ సహాయం పొందవచ్చునన్నారు. అత్యవసర పరిస్థితిలో ఎస్ ఓ ఎస్ బటన్ నొక్కిన, నిమిషాల వ్యవధిలోనే సంబంధిత పోలీసులు ఆ ప్రదేశానికి చేరుకొని సహాయం అందిస్తారని తెలిపారు. మహిళలకు, విద్యార్థినిలకు అత్యంత ఉపయుక్తంగా ఉండే శక్తి యాప్ ను ప్రతి ఒక్కరు వారి మొబైల్ ఫోన్ లలో నిక్షిప్తం చేసుకోవాలని సూచించారు. బాల్య వివాహాల నిషేధ చట్టం, సైబర్ నేరాలు, ఫోక్సో చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. క్రమశిక్షణతో మెలుగుతూ చట్ట వ్యతిరేక కార్యకలాపాల గురించి సమాచారం తెలిసిన యడల పోలీస్ శాఖకు తెలపాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతామని తెలిపారు. ప్రతి ఒక్కరు ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకొని అంకితభావంతో కృషి చేసి లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చీరాల వన్ టౌన్ ఎస్.ఐ రాజ్యలక్ష్మి, చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం, కళాశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# దేశభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం



**నెల్లూరు,జూన్ 24,(నవభూమి)::**ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కూటమి పెరుగుతూ పూర్తిగా విఫలమైందని పిసిసి రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి విమర్శించారు. పర్యటనలో భాగంగా నెల్లూరు జిల్లాకు పిసిసి అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి విచ్చేశారు.నెల్లూరు సిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పీఎస్ఆర్ కళ్యాణ మండపం నుంచి ఇందిరా భవన్ కు బైక్ ర్యాలీ నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ కార్యాలయము ఇందిరా భవన్ లో జరిగిన కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సమావేశానికి పిసిసి అధ్యక్షురాలు షర్మిల రెడ్డి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా షర్మిలారెడ్డి మాట్లాడుతూ దేశానికి దశా దిశ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని,దేశాభివృద్ధి కాంగ్రెస్ తోనే ముడిపడి ఉందని అన్నారు.ప్రస్తుత బీజేపీకి బాబు,జగన్, పవన్ దత్తపుత్రులుగా ఉన్నారని,ఎన్డీఏ కూటమి అధికారంలో ఉన్నా,విభజన హామీలు ప్రత్యేక హోదా ఊసే లేదని ఆరోపించారు.రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అయితే ఆంధ్రప్రదేశ్ కు అత్యధిక మేలు జరుగుతుందని,ప్రత్యేక హెూదా రావాలంటే కాంగ్రెస్ రావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్టీని మండల,గ్రామీణ ప్రాంతాల్లోకి తీసుకెళ్లే విధంగా కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చేవూరు దేవ్ కుమార్ రెడ్డి,సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి,రాష్ట్ర ఓబిసి చైర్మన్ శోంటి నాగరాజు,క్రీడల విభాగ చైర్మన్ కమలాకర్, ఉపాధ్యక్షుడు మార్టిన్,ఇంచార్జ్ ఎం గోపాల్ రెడ్డి, జిల్లా కార్యవర్గం,నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు

# అక్రమణకు గురిఅయిన దేవాదాయ శాఖ భూముల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి



**బాపట్ల - నవభూమి :** అక్రమణకు గురిఅయిన దేవాదాయ శాఖ భూముల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా స్థాయి కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు.రాష్ట్రంలో దేవాదాయ మరియు మైనారిటీ సంక్షేమ భూముల పరిరక్షణకు రాష్ట్రస్థాయి,జిల్లాస్థాయి కమిటీలను ప్రభుత్వం నిర్ణయించిందని, జిల్లా స్థాయిలో కలెక్టర్ చైర్మన్ గా వ్యవహరిస్తారని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో ఆక్రమణకు గురైన దేవాదాయ ధర్మాదాయ శాఖ కు సంబంధించిన భూముల సర్వే చేపట్టడమైనది ఆయన తెలిపారు. ఈ సర్వేలో బాపట్ల పట్టణం లో బావన్నారాయన స్వామి గుడికి సంబంధించి 6 ఎకరాల 62 సెంట్లు, శ్రీ ఈస్టన్ చౌల్ట్రీ కి సంబంధించి 28 సెంట్లు స్థలము ఆక్రమణ గురి అయిందని ఆయన తెలిపారు. పర్చూరు మండలంలో శ్రీ అద్దంకి నాంచారమ్మ అమ్మవారి టెంపుల్ సంబంధించి 4 ఎకరాల 71 సెంట్లు, చీరాల మండలంలో శ్రీ మదన గోపాల స్వామి ఆలయానికి సంబంధించి 5 ఎకరాల 36 సెంట్లు, భట్టిప్రోలు మండలంలో శ్రీ విరలేశ్వర స్వామి దేవస్థానం సంబంధించి 97 సెంట్లు, భూమి ఆక్రమణకు గురైందని తెలిపారు. ఈ ఆక్రమించిన స్థలంలో పక్కా గృహాల నిర్మాణం జరిగిందని దేవాదాయ శాఖ అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. స్థలాలను ఆక్రమించి ఇల్లు నిర్మించుకున్న వారిని పిలిపించి కార్డు ధర మేరకు లేక లీజు కు తీసుకొని ప్రభుత్వానికి డబ్బులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఏడి దేవదాయ శాఖ, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి, బాపట్ల మున్సిపల్ కమిషనర్ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కొల్లూరు మండలంలో శ్రీ సోమశేఖర్ స్వామి దేవస్థానం సంబంధించి 222 ఎకరాల 89 సెంట్లు, భట్టిప్రోలు లో శ్రీ నరేంద్ర స్వామి దేవస్థానానికి సంబంధించి 62 ఎకరాల 31 సెంట్లు, బట్టిప్రోలు లో శ్రీ వరదరాజు స్వామి దేవస్థానం సంబంధించి 81 ఎకరాల 42 సెంట్లు ఆక్రమణకు గురైనయని, స్థలంలో రైతులు సాగు చేసుకుంటున్నారని దేవాదాయ శాఖ అధికారులు కలెక్టర్కు వివరించారు. ఈ విషయమై ఆర్ఓఆర్ కింద కేసు నమోదుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్, దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి సూర్య ప్రకాష్ రావు, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా, పురపాలక సంఘ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# పయ్యావుల శ్రీనివాసులు గారు విడపనకల్లు గ్రామానికి చెందిన తాతాప్పగారి రామచంద్రకు ఆర్థిక సహాయం



తాతాప్పగారి రామచంద్ర కు గత సంవత్సరంలో యాక్సిడెంట్ జరిగినది పయ్యావుల కేశవ్ ప్రత్యేక చొరవ తీసుకొని %=౦%.2,88,845/- ఆర్థిక సహాయం చేయించారు.

# ఢిల్లీలో జరిగే కార్యక్రమానికి ఎంపికైన వజ్రకరూరు సర్పంచ్ మోనాలిసా




**ఉరవకొండ న్యూస్: (నవభూమి)** వజ్రకరూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ మోనాలిసా She Represents 2025" అనే ప్రతిష్ఠాత్మక నాయకత్వ అభివృద్ధి కార్యక్రమానికి ఎంపిక కావడం గర్వకారణమైన విషయం.ఈ కార్యక్రమాన్ని Indian School of Democracy (ISD) అనే ప్రఖ్యాత సంస్థ భారతదేశవ్యాప్తంగా ఎంపికైన మహిళా ప్రజాప్రతినిధుల కోసం నిర్వహిస్తోంది.ఈ ఏడాది 45 మంది మహిళా ప్రజాప్రతినిధులు మాత్రమే ఎంపిక చేయబడగా,అందులో మోనాలిసా గారు ఒకరుగా నిలిచారు. దేశవ్యాప్తంగా వేలాది మంది పోటీదారుల మధ్య నుండి ఎంపిక కావడం మహిళా సర్పంచ్ సామర్థ్యాన్ని, ప్రజలపై ఉన్న నిబద్ధతను సూచిస్తుంది."She Represents% 2025 కార్యక్రమం 7 రోజుల శిక్షణా శిబిరం రూపంలో ఉంటుంది. ఇందులో పాల్గొనేవారు పాలన,కమ్యూనికేషన్,ప్రజా నైతికత, నాయకత్వ నైపుణ్యాలు,సమస్య పరిష్కార పద్ధతులు,పార్లమెంటు సందర్శన తదితర అంశాల్లో శిక్షణ పొందుతారు.ఇందులో భాగంగా వివిధ రాజకీయ పార్టీల ప్రముఖులతో, నిపుణులతో,మరియు దేశంలోని అనుభవజ్ఞులైన నాయకులతో ప్రత్యక్ష సంభాషణలు జరుగుతాయి.ఈ సందర్భంగా మోనాలిసా అన్నారు .ఈ అవకాశాన్ని నేను గొప్ప గౌరవంగా భావిస్తున్నాను.మా వజ్రకరూరు గ్రామ ప్రజల నమ్మకాన్ని మరింతగా నిలబెట్టుకోవడానికి,ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించడానికి ఈ శిక్షణ ఎంతో సహాయపడుతుంది. దేశవ్యాప్తంగా ఉన్న ఇతర మహిళా ప్రజాప్రతినిధులతో నేర్చుకునే అవకాశం నాకు లభించినందుకు ఆనందంగా ఉంది."She Represents%'కార్యక్రమం మహిళల పాలనలో భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు,వారికి అవసరమైన శక్తి, జ్ఞానం మరియు నెట్‌వర్క్‌ను అందించేందుకు ఏర్పాటు చేయబడింది. ఇది పార్టీ రాజకీయాలకు అతీతంగా దేశ రాజకీయాల్లో నైతికతతో కూడిన నాయకత్వాన్ని తయారుచేయడమే లక్ష్యంగా పెట్టుకుంది.ఈ ఎంపిక వజ్రకరూరు గ్రామానికి మాత్రమే కాకుండా అనంతపురం జిల్లా రాష్ట్ర %వత్తెతీవ% కి గర్వకారణంగా నిలిచింది. అని తెలియజేశారు

# ఖబడ్డార్ కొగటం విజయ్ భాస్కర్ రెడ్డి

- మంత్రి నారా లోకేష్ గురించి మాట్లాడే స్థాయి, అర్హత రెండూ నీకు లేవు
- జగన్ స్వాతంత్ర పోరాటం చేసి జైలుకు వెళ్లలేదు
- డిప్యూటీ మేయర్ కొగటం వ్యాఖ్యలపై టీడీపీ నాయకుల ఆగ్రహం
- భౌతిక దాడులకైనా వెనుకాడబోమన్న తెలుగు మహిళలు




**అనంత పురం జూన్ 24 నవభూమి** విద్యా, ఐటీశాఖ మంత్రి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన డిప్యూటీ మేయర్ కొగటం విజయ భాస్కర్ రెడ్డిపై టీడీపీ నాయకులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. నారా లోకేష్ గురించి మాట్లాడే స్థాయి, అర్హత రెండు నీకు లేవంటూ చురకలంటించారు. అనంతపురం అర్బన్ టీడీపీ కార్యాలయంలో పలు కార్పొరేషన్ల కార్పొరేషన్ల డైరెక్టర్లు, టిడిపి నాయకులు, తెలుగు మహిళలు మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ యువత పోరుకు జనం రాకపోవడంతో కొందరు అమాయకులకు మాయ మాటలు చెప్పి తీసుకొచ్చారన్నారు. ఈ సభలో కొగటం మంత్రి నారా లోకేష్ గురించి మాట్లాడటాన్ని వారు తప్పుబట్టారు. మంత్రి లోకేష్ రెడ్ బుక్ ఓపెన్ చేస్తే వైసీపీ నాయకులు రోడ్ల మీద తిరగలేరన్నారు. ప్రజలకు సంక్షేమాన్ని అందించే సూపర్ సిక్స్ పథకాలను ఎద్దేవా చేస్తున్నావంటే మిమ్మల్ని ఏమనాలన్నారు. జగన్ కు జైలుకు వెళ్లడం కొత్త కాదంటున్నారని ఆయనేం స్వతంత్ర సమరంలో పోరాటం చేసి జైలుకు వెళ్లలేదన్నారు. అనేక అవినీతి ఆరోపణల మీద జైలుకు వెళ్లాడని గుర్తు చేశారు. మరోసారి లోకేష్ గురించి కబడ్దార్ అంటూ హెచ్చరించారు. యువత పోరులో అసలు యువత ఎక్కడున్నారని ప్రశ్నించారు. జనం వారికి 11సీట్లు ఇచ్చినా ఇంకా బుద్ధి రాలేదని.. వారి భాషలో చేష్టలలో మార్పు రాలేదన్నారు. గతంలో మీరు వైనాట్ 175 అంటే వాష్ ఔట్ చేశారన్నారు. జగన్ పర్యటనకు మూడుకార్లకు అనుమతిస్తే మంది మార్బలంతో వెళ్లి సింగయ్యను చంపేశారన్నారు. ఇప్పుడు ఆకేసులో ఎక్కడ దొరుకుతానోనని అనారోగ్యం పేరుతో అజ్ఞాతంలోకి వెళ్లాడన్నారు. అనేక అక్రమాలకు పాల్పడి జగన్ జైలుకు వెళ్లాడని.. మీలాంటి వారు కూడా సంకెళ్లను పూలమాలగా భావిస్తామంటే జనం నవ్వుతారన్నారు. నారా లోకేష్ గురించి మాట్లాడే నైతిక హక్కు మీరు లేదని.. వాళ్ల మాటలు జనం నమ్మద్దన్నారు. ఇప్పటికే మీ పార్టీని బంగాళాఖాతంలో కలిపేశారన్నారు. వైసీపీ నాయకులేదో అభివృద్ధి చేసినట్టు.. చెప్పుకుంటున్నారని మీరే అభివృద్ధి చేస్తే జనం ఎందుకు 11సీట్లు ఇచ్చారన్నారు. సూపర్ సిక్స్ గురించి మాట్లాడే మీకు గతంలో మీ నవరత్నాలను-నవరంధ్రాలుగా భావించారని మీకు తెలియదా అంటూ నిలదీశారు. జగన్మోహన్ రెడ్డి జైలుకు వెళ్లొచ్చిన మొగోడని అంట్నున్నారని.. జైలుకు వెళ్తే దొంగోడంటారని కామెంట్ చేశారు. బాలక్రిష్ణ ఇంట్లో జరిగిన విషయం గురించి మాట్లాడుతున్న మీరు బాబాయ్ ని సొంత ఇంట్లో గొడ్డల పోటు, తల్లి, చెల్లిని ఇంటి నుంచి పార్టీ నుంచి గెంటివేసిన దాని గురించి కూడా మాట్లాడాలన్నారు. మహిళా నేతలు మాట్లాడుతూ మంత్రి లోకేష్ గురించి మాట్లాడేటప్పుడు ఒళ్లు జాగ్రత్తగా పెట్టుకోవాలని హెచ్చరించారు. గతంలో మెగా డీఎస్సీని దగా డీఎస్సీగా మార్చి జాబ్ క్యాలెండర్ అని చెప్పి సాక్షి క్యాలెండర్ ను ఇంటికి పంపింది ప్రజలు మర్చిపోలేదన్నారు. మీరు ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు పెట్టిపోతే లోకేష్ చెల్లించారన్నారు. ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి మీ కళ్లకు కనిపించడం లేదా అని నిలదీశారు. మరోసారి లోకేష్ గురించి మాట్లాడితే నీకు తెలుగు మహిళలు దేహశుద్ధి చేసేందుకు కూడా వెనుకాడరని కొగటంకి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ డైరెక్టర్లు పోతుల లక్ష్మీనరసింహులు, పరమేశ్వర్, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, టిఎన్టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మోహన్ కుమార్, తెలుగుమహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, కార్పొరేటర్లు జనబలం బాబా, బాలాంజనేయులు, తెలుగు నాయకురాలు వడ్డే భవాని, టిడిపి నాయకులు వాల్మీకి ఫణీంద్ర, నూర్, వెంగమ నాయుడు, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## భూములు కోల్పోయిన రైతులకు భూ పెండింగ్ పరిహారం

# నిధులు మంజూరు చేయండి

- మంత్రిని కలిసిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె



**అనంతపురం జూన్ 24 నవభూమి** హంద్రీనీవా సుజల స్రవంతి ద్వారా 9 వ ప్యాకేజీలో ప్రధాన కాలువకు భూములు కోల్పోయిన పుట్టపర్తి ప్రాంతంలోని రైతులకు చెల్లించాల్సిన భూ పరిహారం త్వరగా మంజూరు చేసి ఆ రైతులను ఆదుకోవాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుని ప్రత్యేకంగా కలిసి విన్నవించారు .విజయవాడలోని అమరావతి రాజధాని సచివాలయంలో మంగళవారం రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుట్టపర్తి ప్రాంతంలో హంద్రీనీవా కాలువ కింద భూములు కోల్పోయిన రైతాంగ సమస్యలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సంబంధిత రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకువచ్చారు.పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు పెద్ద కమ్మవారిపల్లి గ్రామంలో హంద్రీనీవా సుజల స్రవంతి 9వ ప్యాకేజీలో 2017వ సంవత్సరంలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 374 సర్వే నెంబర్లలో కొంతమంది రైతుల భూమిని కాలువ నిర్మాణం కోసం తీసుకున్నప్పటికీ ఇప్పటివరకు వారికి ప్రభుత్వం నుంచి ఎలాంటి పరిహారం అందలేదని మంత్రి దృష్టికి తీసుకుపోయారు. ఇప్పటికీ 8సంవత్సరాలు కావస్తున్న ప్రభుత్వం నుంచి భూ పరిహారం చెల్లించలేదన్నారు. ఇదే సర్వే నెంబర్ 374 లో కొంతమంది రైతులకు ఒక ఎకరాకు 23 లక్షల చొప్పున పరిహారం మంజూరైనట్లు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా భూమి కోల్పోయిన రైతులు మమ్మనేని వెంకటనారాయణ, ముమ్మనేని రామ్మోహన్, మరికొంతమంది రైతులకు మాత్రం ఇప్పటివరకు పరిహారం చెల్లించలేదని వారికి ప్రభుత్వం నుంచి భూ పరిహారం మంజూరయ్యేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి కి ఎమ్మెల్యే మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి విన్నవించారు. ఈ హంద్రీ నీవా కాలువ జిల్లా కేంద్రమైన పుట్టపర్తికి కేవలం 500 మీటర్ల పరిధిలోనే ఉంటుందని ల్యాండ్ కాస్ట్ కూడా 2017 తో పోల్చుకుంటే ఇప్పుడు భూమి ధరలు బాగా పెరిగాయని కాబట్టి ఆ ప్రకారం ప్రభుత్వం పరిశీలించి సంబంధిత రైతులకు పరిహారం చెల్లించాలని మంత్రి నిమ్మల రామానాయుడు, కి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, తెలియజేశారు.అనంతరం రాష్ట్ర జలవనులను శాఖ మంత్రులు నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ , పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి , మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తీసుకొచ్చిన సమస్య అత్యంత ప్రధానమైనదిగా భావించి ప్రభుత్వం ఆ రైతాంగాన్ని తప్పకుండా ఆదుకునే ఉంటుందని మంత్రి హామీ ఇచ్చారు. హంద్రీ నీవా కాలువ కింద 9 వ ప్యాకేజీ లో రైతులకు ఇవ్వాల్సిన పెండింగ్ భూ పరిహారం పై జిల్లా అధికారులతో నివేదికలు తెప్పించుకొని తప్పకుండా వాటిపై పరిశీలిస్తామని త్వరలోనే ఆ రైతులకు న్యాయమైన పరిహారం అందించేలా న్యాయం చేస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు . ఇప్పటివరకు పరిహారం చెల్లించకపోవడానికి గల కారణాలను పరిశీలించి రైతులకు తగిన న్యాయం చేస్తామని మంత్రి భరోసా ఇచ్చారు.

## వ్యవసాయ ఉద్యాన శాఖలు సంయుక్తంగా

# పొలం పిలుస్తుంది కార్యక్రమం

**కాశినాయన జూన్ 24 (నవభూమి)** కాశినాయన మండలం పరిధిలో సోమవారం పోరుమామిళ్ల ఉద్యానధికారి శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమమును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నూనెలపై దిగుమతి భారంను తగ్గయికొనుటకు దేశీయంగా నూనె పంటల సాగును , ఉత్పత్తిని ప్రోత్సహించాలని ఉద్యానశాఖ వారు పామ్ ఆయిల్ పంట సాగు చేపట్టుటకి ఈ సంవత్సరం కాశి నాయన , బ్రహ్మంగారిమఠం , మండలాలకి అదనంగా పోరుమామిళ్ల, సిద్దవటం, దువ్వూరు మండలాలని అదనంగా కేటాయించడం జరిగినది అని తెలిపారు. ఈ పథకం లో బాగంగా ఆయిల్ పామ్ సాగు చేపట్టే రైతులకి హెక్టార్ వక్కంటికి మొక్కలకి ఉచితంగా దాదాపు రూ.29 వేలు విలువ కలిగిన మొక్కలని రైతులకి అందించబడునని తెలిపారు . అలాగే పంటసాగుకి నాలుగు సంవత్సరాలలో రూ.21 వేలు రాయితీ రూపంలో అందిస్తారని తెలిపారు . పంట తొలి దశలో స్వల్ప కాళిక కూరగాయ, పప్పుదాన్య పంటలని అంతర పంటలుగా సాగు చేసుకుంటే అంతర పంటల సాగుకి సంవత్సరానికి రూ , 5250 చొప్పున నాలుగు సంవత్సరాలలో మరో రూ 21 వేల రూపాయల వరకు ప్రభుత్వం రాయితీ రూపంలో అందిస్తుందని తెలిపారు. అదనంగా పంట పొలం కి ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ నీటి పారుదల పథకం లో బాగంగా 90 నుండి 70 శాతం రాయితీతో డ్రిప్ పరికరాలను అందిస్తుందని , పొలంలో నీటి వనరుల నిర్వహణ కోసం ఫారం పాండ్స్ నిర్మాణం చేపడితే మరో 75 వేల రూపాయల రాయితీ కూడా వుంటుందని తెలిపారు. ఇక పండిన పంటను ప్రభుత్వం తో ఒప్పందం కుదుర్చుకున్న కంపెనీ నే ప్రభుత్వం నిర్ణయించిన ధరకు నేరుగా కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. పంట నాటిన 4వ సంవత్సరం నుండి కోతకి వచ్చి దాదాపు 30 సంవత్సరంల వరకు పంట వుంటుందని తెలిపారు.ఇంకా పూర్తి వివరాల కొరకు, దరకాస్తూ చేసుకొనుటకి రైతులు మీ సమీప రైతు సేవ కేంద్ర సహకులని గాని, ఉద్యనదికారిని గాని లేదా కంపెనీ ప్రతినిధులని గాని సంప్రదించి తెలుకోవచ్చునాని కోరారు.ఈ కార్యక్రమం లో మండలం వ్యవసాయధికారి చంద్ర మెహన్, పోరుమామిళ్ల వ్యవసాయ సహాయ సంచాలకూలు మురళీధర్ రెడ్డి , %రాజు% రవీందర్ , మహేష్, రైతు సేవ కేంద్ర సహాయకులు పాల్గొన్నారు



# ప్రభుత్వానికి,ప్రజలకు వారధులు జర్నలిస్టులు






**మాడుగుల జూన్ 25 నవభూమి:** ప్రభుత్వానికి ప్రజలకు వారదలు లాంటివారు జర్నలిస్టులు అని మాడుగుల ఎంపిపి తాల్లపురెడ్డి రాజారాం అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. మంగళవారం తులసి కళ్యాణ మండపం లో ఏపీయూడబ్ల్యూజేఎఫ్ సమావేశాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ రాజారాం పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ప్రజలకు ఎటువంటి సమస్యలు తలెత్తిన అధికారులకు ప్రజాప్రతినిధులకు తక్షణం చేరవేసి వాటిని పరిష్కరించే దిశగా పాత్రికేయులు ముఖ్య పాత్ర వహిస్తున్నారని ఆయన అన్నారు. ప్రస్తుత సమాజంలో అటువంటి పాత్రికేయులకు గుర్తింపు లేక పోవడం విచారకరమన్నారు.ఏ ప్రభుత్వం వచ్చినా పార్టీలకు అతీతంగా ప్రజా ప్రతినిధు లకు ప్రజలకు సహకరించే వారే జర్నలిస్టులని , అటువంటి వారికి సమస్యలు తలెత్తితే పట్టించుకునే వాడే కరువయ్యాడు అన్నారు. పార్టీలకు అతీతంగా పనిచేస్తున్న జర్నలిస్టులకు అన్ని విధాల సహకరించేందుకు పార్టీలకు అతీతంగా ప్రజాప్రతినిధులు సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జర్నలిస్టులు నేడు అనేక ఇబ్బందుల్లో నలిగిపోతున్న ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధుల ప్రచారానికి ఎంతో కృషి చేస్తున్నారని వారికి అన్ని రకాల సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వాలు ముందుకు రావాలని దానికి తన వంతు సహాయ సహకారాలు పూర్తిస్థాయిలో అందిస్తానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం లో పాల్గొన్న ఏపీయూడబ్ల్యూజేఎఫ్ జాతీయ కార్యదర్శి గంట్ల శీను బాబు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో జర్నలిస్టుల పాత్ర కిలకమైనదని జర్నలిస్టుల సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి తో చర్చించడం జరిగిందని 11 అంశాలపై నివేదిక సైతం అందించడం జరిగిందన్నారు.ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం తో పాటు ఆరోగ్య భీమా పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజు రాయితీపై ముఖ్యమంత్రికి నివేదిక అందించడం జరిగిందని అన్నారు.ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఏ విధంగా విధులు నిర్వహిస్తున్నారో అదేవిధంగా కుటుంబ సంక్షేమానికి కూడా శ్రద్ధ వహించాలన్నారు. ప్రస్తుతం ఆరోగ్య భీమా కోసం ప్రభుత్వంతో చర్చించడం జరిగిందని , ప్రతి ఒక్కరూ ఆరోగ్య బీమా చేయించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా రాష్ట్ర ఉపాధ్యక్షులు బి ఈశ్వరరావు, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బి వెంకటేశ్వర్లు , అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బి వెంకటేష్ , ప్రధాన కార్యదర్శి ఖాదర్, కే భాష , సిటీ పేడేషన్ కార్యదర్శి జి శ్రీనివాసరావు , విశాఖ జిల్లా సిటీ అధ్యక్షుడు విరోధి ఈశ్వరరావు , కార్యదర్శి కే మాధవ్ , పాల్గొన్నారు.అనంతరం మాడుగుల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక నిర్వహించారు. అధ్యక్షునిగా మారితి రాజాబాబు , కార్యదర్శిగా రామారావు, ఉపాధ్యక్షునిగా ఎం ఎన్ కుమార్, కోశాధికారి గా మజ్జి సతీష్ , కార్యవర్గ సభ్యులు గా వారాధి శివ మణికంఠ , ఆర్లి రాజు, మరో ముగ్గురిని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన పాలకవర్గం మాట్లాడుతూ యూనియన్ అభివృద్ధికి సభ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వారు తెలిపారు.

# ప్రతి విద్యార్థికి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కానుక



**ఉరవకొండ-నవభూమి:**నియోజకవర్గం విడపనకల్లు మండలం మాళాపురం KGBVస్కూల్ ప్రిన్సిపాల్ తులసి ప్రియ పాఠశాల సిబ్బంది కూటమి ప్రభుత్వం చొరవతో ప్రతి విద్యార్థికి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కానుక లో టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్, 2 జతలు యూనిఫామ్స్, బ్యాగ్,షూ మొదలగునవి గ్రామ సర్పంచు ఆశాలత, మాజీ సర్పంచు వెంకటేసులు, స్కూల్ చైర్మన్ చైర్మన్, మీసేవ నాగరాజు, హెూటల్ రాముడు, వన్నూరుస్వామి, రామాంజినేయులు గ్రామ నాయకుల ఆద్వర్యం లో స్కూల్ కిట్లు పంపిణి చేయడం జరిగింది.

# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**మర్రిపాడు-నవభూమి:**చుంచులూరు ఉన్నత పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయుడు సుధాకర్,ఉపాధ్యాయులు అశోక్,మురళీకృష్ణ,సయీం లను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు,విద్యార్థులు,గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయభాస్కర్ మాట్లాడుతూ బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు అందరూ ఎంతో నిబద్ధతతో,అంకితభావంతో పనిచేసి పాఠశాల అభివృద్ధికి,విద్యార్థుల సంక్షేమానికి ఎంతగానో కృషి చేశారని,వారు చేసిన సేవలను ఘనంగా కొనియాడారు.పాఠశాలలో సుదీర్ఘకాలం పనిచేసిన జీవశాస్త్ర ఉపాధ్యాయుడు అశోక్ కు సన్మానం చేస్తున్న సందర్భంలో విద్యార్థులు ఉద్వేగాన్ని ఆపుకోలేక,వారితో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకొని కన్నీటి పర్యంతమయ్యారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత మండల విద్యాశాఖాధికారి జొన్నా సత్యనారాయణ,విశ్రాంత ఉపాధ్యాయురాలు అరుణ,గ్రామానికి చెందిన రాజేంద్ర కుమార్,సుబ్బయ్య,ఉపాధ్యాయులు డీ.వీ.రమణయ్య,మల్లికార్జున స్వామి,పెంచలరావు,బాలాజీ,తిరుపాలు, రహీమ,శ్రీనివాసులు,సునీత తదితరులు పాల్గొన్నారు.





## గ్రామీణ యువకులు క్రీడల్లో మరింతగా రాణించాలి

**బాపట్ల - నవభూమి :** గ్రామీణ ప్రాంతాల నుంచి వస్తున్న యువకులు క్రీడల వైపు ఎక్కువ ఆసక్తి చూపి క్రీడల్లో మరింతగా రాణించాలని మాజీ డిప్యూటీ స్పీకర్ బాపట్ల వైసిపి ఇంచార్జ్ కోన రఘుపతి ఆకాంక్షించారు. కర్లపాలెంలో మంగళవారం ముగిసిన క్రికెట్ టోర్నమెంట్ బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువకులు నేడు ప్రపంచవ్యాప్తంగా క్రీడల్లో ఎంతో గొప్పగా రాణిస్తున్నారని వారందరూ కూడా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన వారే అన్నారు. చదువుతోపాటు క్రీడలను కూడా యువకులు జీవితం లో భాగస్వామ్యం చేసుకోవాలన్నారు. అనంతరం ఈ టోర్నమెంట్లో మొదటి బహుమతి సాధించిన ఏట్ర వారి పాలెం కి చెందిన శ్రీనివాస్ రెడ్డి మెమోరియల్ టీంకు మొదటి బహుమతిని, కర్లపాలెం ఎంవి రాజుపాలెం కి చెందిన గని ఫ్రెండ్స్ సర్కిల్ టీంకు రెండవ బహుమతిని ఆయన ప్రధానం చేశారు. ఈ టోర్నమెంట్ ని ఎంతో ఘనంగా నిర్వహించిన నాగిరెడ్డిని అలాగే కమిటీ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఇలాగే భవిష్యత్తులో అనేక క్రికెట్ టోర్నమెంటులు జరగాలని వాటిలో యువకులు నైపుణ్యం చూయించి జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సీతారామిరెడ్డి మండల కన్వీనర్ ఏడుకొండలు మండల పరిషత్ ఉపాధ్యక్షుడు సుబ్బారావు, కాగిత బుల్లయ్య, వైసీపీ జిల్లా నాయకులు నాగేశ్వరరెడ్డి, నాయకులు హరిబాబు రెడ్డి నంబర్ పోల్ రెడ్డి, పందరుబోయిన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వానికి నివేదించాం





**మాడుగుల జూన్ 25 నవభూమి** రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టులు సమస్యలను ఇప్పటికే కూటమీ ప్రభుత్వానికి నివేదించడం జరిగిందని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీను బాబు అన్నారు.. మంగళవారం మాడుగుల లో నిర్వహించిన ఏపీ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ మాడుగుల యూనిట్ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గంట్ల శ్రీను బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టు లకు వెంటనే ఇళ్ల స్థలాలు కేటాయించాలని, అలాగే మరో పదకొండు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఇటీవలే రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు కు అందజేయడం జరిగిందన్నారు. అలాగే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి లకు పెండింగ్ సమస్యలు నివేదించామన్నారు. వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరించాలని వారిని కోరామన్నారు. అలాగే గ్రామీణ ప్రాంత జర్నలిస్టులకు కూడా మెరుగైన సదుపాయాలు కల్పించాలని, అలాగే రైలు, బస్సు ప్రయాణాల్లో వారికి రాయితీ సదుపాయం కల్పించాలని కోరుతున్నామన్నారు. త్వరలోనే రాష్ట్ర మహా సభలు నిర్వహించి అందులో జర్నలిస్టులకు సంబంధించిన కీలక సమస్యలపై చర్చించి వాటిని కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామన్నారు. జర్నలిస్టులంతా ఐక్యంగా సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకట రాజారాం , మాడుగుల మార్కెట్ కమిటీ చైర్మన్ మోదకొండమ్మ ఆలయ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు , మాజీ ఉప సర్పంచ్ శ్రీనాథ్ శ్రీనివాసరావు , మాజీ సర్పంచ్ దంగేటి సూర్యా రావు , ఏపీడబ్ల్యూ జేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి ఈశ్వరరావు , అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బి వెంకటేష్ , ప్రధాన కార్యదర్శి ఏ ఖాదర్ , ఏపీబీజేపి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు ఎస్.కె భాష , విశాఖ సిటీ ఫెడరేషన్ కార్యదర్శి జి శ్రీనివాస రావు , ఏపీబీజేపి విశాఖ సిటీ అధ్యక్షులు విరోధి ఈశ్వరరావు , కార్యదర్శి కే.మదన్ తదితరులు పాల్గొన్నారు.

## తాతా లీలావరప్రసాద్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్



**బాపట్ల - నవభూమి :** కర్లపాలెం మండలం దమ్మన్నవారిపాలెం గ్రామంలో హార్ట్ ఆపరేషన్ చేయించుకొని విశ్రాంతి తీసుకొంటున్న మాజీ ఎంపీపీ ,టీడీపీ నాయకులు తాతా లీలావరప్రసాద్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్. పరామర్శించిన వారిలో పార్లమెంటు ఉపాధ్యక్షులు నక్కల వెంకటస్వామి, గ్రామ సర్పంచ్ గురపసాల వెంకటేశ్వరమ్మ జగ్గయ్య,అయ్యప్ప ,గురపసాల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మపై అసత్య ప్రచారం చేసిన న్యూస్ ఛానల్‌పై చర్యలు తీసుకోవాలి

**బాపట్ల - నవభూమి :** బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన ఓ తెలుగు న్యూస్ ఛానల్ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాపట్ల పట్టణం అధ్యక్షుడు గొల్లపల శ్రీనివాసరావు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మందపాటి ఆంద్రియ సలగల రాజా బాపట్ల పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్ లో సి.ఐ రాంబాబు పిర్యాదు చేశారు .






### ఘనంగా నిర్వహించిన

## 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం

**కావలి నెల్లూరు జిల్లా నవభూమి:** యోగ చేయండి ఆరోగ్యాన్ని కాపాడుకోండి అంటూ ప్రధానోపాధ్యాయురాలు సుజాత విద్యార్థులకు తెలిపారు. అంతర్జాతీయ యోగ దినోత్సం సందర్భంగా పేర్కొన్నారు. 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవం వేడుకలు పాతూరు నాలుగో వార్డు మున్సిపల్ హైస్కూల్ లో హెచ్ ఎం సుజాత ఆధ్వర్యంలో ఫిజికల్ డైరెక్టర్ వెంకటసుబ్బయ్య శనివారం ఉదయం నిర్వహించారు. శనివారం జరుగుతున్న వేడులకు ముందు వారం రోజుల నుండి ప్రతి రోజు విద్యార్థుకు యోగ పై అవగాహన, యోగ చేయడం నేర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాతూ యోగ చేయడంలో అనేక ప్రయోగాలున్నాయని, క్రమ శిక్షణ అలవర్చుకుంటారని దానితో పాటు సమయపాలన కూడ పాటించడం నేర్చుకుంటామని పేర్కొన్నారు. ఈ వేడుకలుఆత్మీయంగా మరియు వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కామన్ యోగ ప్రోటోకాల్‌ను శ్రద్ధతో పాటిస్తూ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుజాత మాట్లాడుతూ %-% "యోగా వల్ల విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఏకాగ్రత, పట్టుదల పెరిగే అవకాశం ఉంది. యోగా శారీరక, మానసిక, సామాజికంగా మనలో ఉత్తమ మార్పులు తీసుకువస్తుంది. ఇది వ్యాధులను నివారించడంలో తోడ్పడుతుంది. ప్రతిరోజూ యోగ సాధన చేయడం వల్ల మంచి ఆరోగ్యం, ప్రశాంతమైన మనస్సు లభిస్తాయి" అని పేర్కొన్నారు. ఫిజికల్ డైరెక్టర్ ఎస్. వెంకటసుబ్బయ్య విద్యార్థులందరికీ కామన్ యోగ ప్రోటోకాల్‌తోపాటు ప్రాణాయామం, కపాలభాతి, ధ్యానం వంటి సాధనలను నేర్పించారు. ఆసనాలు, ధ్యానం వంటి భాగాల్లో ఈ వారం రోజుల పాటు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. శీర్షాసనం, మయూరాసనం, బకాశాన వంటి ఆసనాలను ప్రదర్శిస్తూ విద్యార్థుల్లో చైతన్యం నింపారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ఉపాధ్యాయుల సహకారంతో ఎంతో నిష్టగా, శ్రద్ధగా నిర్వహించారు. యోగా సాధన వల్ల విద్యార్థులు వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతారని, యోగా పోటీలలో కూడా ప్రతిభ కనబరిచే అవకాశముందని ఉపాధ్యాయులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దయాలత, శ్రీదేవి, పివిఎల్ ప్రసన్న, గణితం మాస్టర్ మస్తాన్ వల్లి, సైన్స్ మేడం సునందిని, తెలుగు టీచర్ గంగయ్య, లక్ష్మి, పావని, గోవిందమ్మ, సుబ్రహ్మణ్యం, ప్రసన్న కుమార్, కిరణ్ కుమార్, రోహిణి సి ఆర్ పి సుశీల తదితరులు పాల్గొన్నారు.






### శ్రీ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలకు

## ప్రత్యేక నిధులు మంజూరు చేయండి

**అనంతపురం జూన్ 24 నవభూమి** పుట్టపర్తి లో 2025 నవంబర్ 23న జరిగే భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 100వ శతజయంతోత్సవాలకు పర్యాటక శాఖ ద్వారా ప్రత్యేక నిధులు కేటాయించాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందల దుర్గేష్ ను ప్రత్యేకంగా కలిసి కోరారు. అమరావతి రాష్ట్ర సచివాలయంలో మంగళవారం రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక , సినీ ఫోటోగ్రఫీ శాఖ మంత్రి ప్రత్యేక ఛాంబర్ లో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలిసి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ ఏడాది నవంబర్లో జరిగే శ్రీ సత్య సాయి బాబా 100వ శతజయంతోత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించిందని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి జిల్లా ఇన్చార్జ్ మంత్రులకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పుట్టపర్తిలో ఈ ఏడాది నవంబర్ 23న జరిగే బాబా 100 వేడుకలకు దేశ విదేశాల నుంచి పుట్టపర్తికి సుమారు పది లక్షల మందికిపైగా బాబా భక్తులు విచ్చేస్తారని , అందుకు తగినట్లుగా పర్యాటక రంగంగా పుట్టపర్తిని అన్ని రకాలుగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని మంత్రికి వెల్లడించారు. ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తిని పర్యాటక కేంద్రంగా గుర్తించి ప్రభుత్వం నుంచి , కేంద్ర ప్రభుత్వం నుంచి బాబా వేడుకలకు ప్రత్యేక నిధులు కేటాయించే విధంగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ద్వారా పుట్టపర్తి అభివృద్ధికి తగిన సహకారం ఇవ్వాలని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ను పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కోరారు. అదేవిధంగా పుట్టపర్తి నియోజకవర్గంలోని అమగొండ పాల్యేం లో 2014 నుంచి 19 వరకు అప్పటి టిడిపి ప్రభుత్వ హయంలో చిల్డ్రన్స్ పార్కు ఏర్పాటుకు నిధులు కేటాయించినప్పటికీ అవి ఇంకా మంజూరు కాలేదని సత్వరమే ప్రభుత్వం నుంచి నిధులు మంజూరయ్యేలా చూడాలని కోరారు. అంతేకాకుండా సత్యసాయిబాబా నడయాడిన పుట్టపర్తి లో అత్యంత సుందరీకరణ కోసం



పర్యాటక నిధుల నుంచి నిధులు కేటాయిస్తే , పర్యాటక కేంద్రమైన పుట్టపర్తి మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. పుట్టపర్తి సమీపంలో 0.05 టీఎంసీలు సామర్థ్యం కలిగిన బుక్కపట్నం చెరువును టూరిజం హబ్ గా గుర్తించి బోటింగ్ తో పాటు సత్య సాయి బాబా విగ్రహ ఏర్పాటుకు పర్యాటక , ఇరిగేషన్ శాఖల అనుమతి అవసరమని అందుకు తగిన సహాయ సహకారాలు అందించాలని కోరారు. అలాగే నియోజకవర్గంలో పర్యాటక రంగంగా అభివృద్ధి చేసేలా తగిన నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూర ప్రత్యేకంగా కోరారు. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 100వ జయంతోత్సవాల సందర్భంగా పుట్టపర్తికి రావాలని ఎమ్మెల్యే ప్రత్యేకంగా మంత్రిని ఆహ్వానించారు. బాబా వేడుకలకు ముందుగా ఒకసారి పుట్టపర్తి కి విచ్చేసి భగవాన్ సత్య సాయి బాబా మహాసమాధిని దర్శించాలని కోరారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కోరిక మేరకు తప్పకుండా పుట్టపర్తి భగవాన్ శ్రీ సత్య సాయి బాబా జయంతోత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగ గుర్తించి ఘనంగా నిర్వహించాలని భావిస్తోందని అందుకు ప్రభుత్వం నుంచి తగిన నిధులు మంజూరుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పర్యాటక శాఖ నుంచి పుట్టపర్తి అభివృద్ధికి తగిన సహాయ సహకారాలు ఉంటాయని మంత్రి కందుల దుర్గేష్ హామీ ఇచ్చారు .అదేవిధంగా వీలు చూసుకొని త్వరలో పుట్టపర్తి లో పర్యటించి స్వామి ఆశీస్సులు కోసం అక్కడికి విచ్చేస్తానని పేర్కొన్నారు.

### బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాలను పెంచి

## కొనుగోలు వేగవంతం చేయాలి

**బాపట్ల - నవభూమి :** బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాలను పెంచి కొనుగోలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులకు సూచించారు. బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలుపై మార్క్ ఫెడ్, వ్యవసాయశాఖ అధికారులు, ఎంపీడీవోలు మండల స్థాయి అధికారులతో మంగళవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి కలెక్టర్ వీక్షణ సమావేశం నిర్వహించారు. బ్లాక్ బర్లీ పొగాకును ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులకు తెలిసేలా విస్తృత ప్రచారం చేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. రైతుల నుంచి ప్రతి ఆకు కొనుగోలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందనే విషయాన్ని రైతులకు తెలియపరచాలని కలెక్టర్ అన్నారు. సీఎం యాప్ లో రైతుల పేర్ల నమోదు వేగంగా చేపట్టాలన్నారు. జిల్లాలో మూడు కేంద్రాలలో బ్లాక్ బర్లీ కొనుగోలు కొనసాగుతుందని, వీటిని ఎనిమిది కేంద్రాలకు విస్తరించాలని అందుకు సంబంధించి ప్రతిపాదనలు తయారు చేయాలని మార్క్ ఫెడ్ ఎడిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో రోజుకు 30 మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు జరుగుతుందని, దీనిని 50 మెట్రిక్ టన్నులకు పెంచేందుకు ప్రతిపాదన తయారు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులు సూచించారు. సీఎం యాప్ లో ఇంకొల్లు, యద్దనపూడి, మార్టూరు కు చెందిన రైతులు సుమారు 3000 మంది రిజిస్టర్ అయినారని, వీరి కొరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి వారిని మ్యాపింగ్ చేయాలన్నారు. జిల్లాలో సుమారు 13 వేల మంది పొగాకు రైతులు ఉన్నారని, సీఎం యాప్లో 7 వేల 2వందల 70 మంది పేర్లు నమోదు చేసుకున్నారని ఆయన అన్నారు. యాప్ లో నమోదైన రైతుల దగ్గర నుండి పొగాకు కొనుగోలుకు తేదీలను కేటాయించడమైనదని ఆయన తెలిపారు. ఈనెల 24వ తేదీ నుండి 28వ తేదీ వరకు 97 మందికి కొనుగోలుకు అవకాశం కల్పించినట్లు ఆయన అన్నారు. రైతులు వారికి కేటాయించిన తేదీల్లో మాత్రమే పొగాకును కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని ఆయన అన్నారు. ఒకవేళ వారు వారికి కేటాయించిన తేదీల్లో తీసుకురాని యడల వారికి మాన్యువల్ గా కొనుగోలుకు అవకాశం కల్పించాలని ఆయన మార్క్ షెడ్ అధికారులకు సూచించారు. ఈ వీక్షణ సమావేశంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, పర్చూరు శాసనసభ్యులు ఏలూరు సాంబశివరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని మొట్టమొదటిసారిగా పొగాకును ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తెలిపారు. పొగాకు





కొనుగోలుకు ప్రభుత్వం 273.17 కోట్ల నిధులు మంజూరుకు అంగీకరించి, ఆ మొత్తంలో తక్షణమే 100 కోట్లు నిధులు విడుదల చేసిందని వారు తెలిపారు. పొగాకు కొనుగోలు చేసిన 48 గంటల్లో డబ్బులు రైతులు ఖాతాలో జమవుతాయని వారు తెలిపారు. ఈ విషయాన్ని వివిధ ప్రచార సాధనాల ద్వారా రైతులకు చేరే విధంగా చర్యలు తీసుకోవాలని వారు సూచించారు. వచ్చే సంవత్సరం జిల్లాలో ఎక్కడా కూడా బ్లాక్ బర్లీ పొగాకు సాగు చేయకుండా ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు ఆకర్షితులయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని వారు సూచించారు. రైతులు ఆందోళన చెందకుండా, ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు కేంద్రాలకు పొగాకు తీసుకువచ్చి నిరభ్యంతరంగా పొగాకును అమ్మ వచ్చని వారు తెలిపారు. గ్రామాల్లో ఎక్కడ చెత్త కనిపించకుండా ఉండేందుకు జూన్ 21వ తేదీ నాటికి చర్యలు తీసుకోవాలని ఒక నిర్దిష్టమైన తేదీని నిర్ణయించడం అయినదని జిల్లా కలెక్టర్ మురళి తెలిపారు. ఎన్నో సంవత్సరాల నుంచి మున్సిపాలిటీలో పేరుకుపోయిన చెత్తను జిందాల్ కు తరలించుటకు చర్యలు తీసుకోవాలని ఆయన మండస్థాయి అధికారులకు సూచించారు. కొత్తగా వచ్చే చెత్తగను తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేసి ఎస్ డబ్ల్యూ పిసి కేంద్రాలకు తరలించాలని, వాటిని ఎరువులు కింద తయారుచేసి అమ్మకాలు సాగించాలని అయన తెలిపారు. ఎక్కడైనా గ్రామాల్లో చెత్త కనపడినచో సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులను సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ, మార్క్ ఫెడ్ ఏడి కరుణశ్రీ, ఉప కలెక్టర్ లవన్న, జిల్లా కో-ఆపరేటివ్ అధికారి శ్యాంసున్, వీక్షణ సమావేశం ద్వారా మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అసత్య ఆరోపణలు, అవినీతి అంటూ కల్పిత కథలతో ప్రచురించటం సరైన పద్ధతి కాదు

### బాపట్ల పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజినీ





**బాపట్ల - నవభూమి :** బాపట్ల నియోజకవర్గ అభివృద్ధి తన ధ్యేయంగా కొనసాగుతూ, ఒక సంవత్సర పరిపాలన కాలంలో 650 కోట్లకు పైగా ప్రతిపాదనలు పంపి,250 కోట్లు పైగా నిధులు రాబట్టి,నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా కొనసాగుతున్న మంచి మనిషి పై అవినీతి ఆరోపణలు చేయటం సరైన పద్ధతి కాదు. బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన ఓ తెలుగు న్యూస్ ఛానల్ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ లో సి.ఐ కి పిర్యాదు చేసిన బాపట్ల పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజినీ జీవన్ బాపట్ల మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు.

## సీఎం బాబు డిప్యూటీ సీఎంపవన్ చేతులమీదుగా బుక్ ఆఫ్ రికార్డ్ అందుకున్న జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీలు



అమలాపురం .జూన్24.( నవభూమి ప్రతినిధి) అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన అంతర్వేదిలో అంతర్వేది బీచ్ నందు నిర్వహించిన వృక్షాసనం భారీ మానవహారం యోగ నిర్వహణను యోగాశనాలతో అత్యంత వైభవంగా జిల్లాలోనే నిర్వహించి జిల్లాలోనే మంచి కీర్తి ప్రతిష్టలు తెచ్చినందుకు గాను జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ కు జిల్లా ఎస్పీ కృష్ణారావుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వీరిని అభినందించి ప్రపంచ బుక్ ఆఫ్ రికార్డును వారి చేతుల మీదుగా అందజేశారు

## రైల్వేస్టేషన్‌లో గంజాయి స్వాదీనం- ఇద్దరు అరెస్ట్

**కావలి నెల్లూరు జిల్లా నవభూమి:** డబ్బులు, జల్సాలకు అలవాటు పడి తప్పుడు మార్గాలు ఎంచుకుని గంజాయి తరలిస్తున్న వారిపై ఉక్కు పాదం మోపినట్లు జిఆర్పీ డిఎస్పీ మురళీధర్ తెలిపారు. కావలి రైల్వేస్టేషన్ లోని పోలీస్ స్టేషన్లో మంగళవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో డిఎస్పీ మురళీధర్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన రైల్వే డిఐజీ సత్య యేసుబాబు ఆదేశల మేరకు గూడూరు, నెల్లూరు, కావలి రైల్వేస్టేషన్లలో నిఘా పెట్టి చెక్ చేస్తున్నామని వివరించారు. ఈ క్రమములో సోమవారం కావలి రైల్వేస్టేషన్ లో చెక్ చేస్తుండగా ఓ ఇద్దరి బ్యాగ్ లలో గంజాయి తరలిస్తూ పట్టుబడినట్లు ఆయన తెలిపారు. వారి బ్యాగ్ లో ఉన్న సుమారు పదిహేనున్నర కేజీల గంజాయి పార్సిల్ చేసిన ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో డిఎస్పీ తో పాటు సిఐలు సుధాకర్ హరిచందన, ఆర్పీ ఎఫ్, జిఆర్పీ ఎఫ్ ఎస్సై లు రమాదేవి పాల్గొన్నారు. సిబ్బంది రవి, వెంటేశ్వర్లు, మణికంఠ, మనోహర్ లను అభినందించారు. ప్రయాణికుల భద్రత, అక్రమ రవాణాలపై ఎప్పటికప్పుడు నిఘా పెట్టి చర్యలు తీసుకుంటునట్లు ఆయన తెలిపారు. లిసిఐ భుజంగరావు ఉన్నప్పుడు గంజాయి దొరకలేదా? విఆర్ లో ఉన్న భుజంగరావు సిఐ గా పని చేసిన కాలంలో ఒక్క గంజాయి కేసు కూడ దొరకలేదని డిపార్ట్మెంట్ వారు చెప్పుకోవడం గమనార్హం. ఆయనను విఆర్ కి పంపించినప్పటి నుండి మాత్రమే గంజాయి గాని, గంజాయి తరలిస్తున్న మనుషులు గాని పట్టుబడుతున్నట్లు పలువురి నుండి గుసగుసలు వినిపిస్తున్నాయి. గతంలో దొరికిన గంజాయిని కూడా గుట్టు చప్పుడు కాకుండా ఓ వ్యక్తికి అమ్మేసినట్లు ఇప్పుడు చెప్పుకోవడంలో ఆంతర్యమేమిటో అని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఆయన పనిచేసిన కాలములో ఇటువంటి కేసులు నమోదు కాకపోవడానికి భుజంగరావు ఒక్కడేనా ఇంక ఎవరు లేరా?! ఆయన ఒక్కరి వల్లనే సాధ్యమవుతుందా?! అన్నదే ఇక్కడ పలువురికి ప్రశ్నార్థకంగా మారింది. భుజంగరావు కేసును సిఐడి విచారిస్తున్నట్లు డిఎస్పీ మురళీధర్ తెలిపారు. ఈ విచారణలో నైనా వాస్తవాలు వెలుగు చూడాలని పలువురు కోరుతున్నారు.



# ఉనికి కోసమే జగన్ బల ప్రదర్శనలు



**నెల్లూరు-నవభూమి:** రాష్ట్రంలో వైఎస్ జగన్ తన ఉనికిని కాపాడుకునేందుకే పర్యటనలు, బలప్రదర్శనలు చేస్తున్నారని ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల విమర్శించారు. మంగళవారం నెల్లూరులోని ఇందిరాభవన్‌లో ఆమె విలేకరులతో మాట్లాడారు. పల్నాడు జిల్లా రెంటపాళ్ల పంచాయతీలో..జగన్ కారు కింద పడి సింగయ్య అనే వృద్ధుడు మరణిస్తే.. ఈ ఘటనకు ఆయన బాధ్యత వహించకుండా, సమర్థించుకోవడం దుర్మార్గమని మండిపడ్డారు. అధికారంలో ఉండగా పరదాల మాటున తిరిగిన జగన్ ఇప్పుడు సంఘ విద్రోహులను పరామర్శించేందుకే ప్రాధాన్యమిస్తున్నారన్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ప్రధాని మోదీ పాదాల వద్దకు చేరి అప్పట్లో కేంద్రం అమలు చేసిన ప్రతి బిల్లుకూ మద్దతు తెలిపారని, రాష్ట్ర సంపదను అదానీ, అంబానీలకు దోచిపెట్టారని ఆరోపించారు.ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్టుపై దృష్టి పెట్టలేదన్నారు. ఇప్పుడు ఎన్డీఏ కూటమి అ?ధికారంలోకి వచ్చిన తర్వాత కూడా రాష్ట్రానికి ఎలాంటి మేలు జరగడం లేదన్నారు. పోలవరం ప్రాజెక్టును 45 అడుగుల ఎత్తు కట్టాల్సి ఉన్నా కేంద్రం 41 అడుగులే కడతామంటూ పార్లమెంట్‌లో తీర్మానం చేసినా ఒక్క ఎంపీ కూడా దీన్ని ప్రశ్నించలేదని నిలదీశారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ విషయంలో బీజేపీ మోసం చేసిందని, దీనిని రాష్ట్ర ప్రభుత్వం ప్రశ్నించక పోవటం సరికాదని పేర్కొన్నారు. సూపర్‌సిక్స్ అమలులోనూ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని, యువతకు ఉద్యోగ భృతి కల్పిస్తామని చెప్పిన చంద్రబాబు వాటిని విస్మరించారని అన్నారు. అన్నదాత సుఖీభవ రైతులకు ఇవ్వలేదని, తల్లికి వందనం కూడా అందరి తల్లులకూ పడలేదని.. ఇలా సూపర్‌సిక్స్‌కు కోతలు విధిస్తూ పోతే చంద్రబాబును ఎలా నమ్మాలంటూ ప్రశ్నించారు.

## వ్యక్తిగత పరిశుభ్రత, భద్రత పాటిస్తామని టిజిఆర్ఎస్సి విద్యార్థినుల ప్రతిన



**మిర్యాలగూడ నవభూమి, జూన్ 24:-** వ్యక్తిగత పరిశుభ్రత, భద్రత, పరిసరాల పరిశుభ్రత పాటిస్తామని మిర్యాలగూడ ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని మిర్యాలగూడ మండలం అవంతిపురం తెలంగాణ గిరిజన బాలికల గురుకుల పాఠశాల/కళాశాలలో విద్యార్థినులు ప్రతిజ్ఞ చేశారు. మంగళవారం మిషన్ వాత్సల్య పథకంపై నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాలతో ఐసీడీఎస్ పీఓ రేఖల మమత ఆధ్వర్యంలో కిశోర బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎస్ రాధిక, డాక్టర్ హేమాంజలి, జిల్లా బాలల పరిరక్షణ విభాగం రమణి, విద్యాశాఖ స్రవంతి మాట్లాడుతూ బాలికలకు చట్టాలు, సమస్యల, బాల్య వివాహాల, ఫోక్సు చట్టం, వ్యక్తిగత పరిశుభ్రత, న్యూట్రిషన్ పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సరిత, బోధన బోధనేతర సిబ్బంది, ఆశ్రిత ఎన్జీవో జి కవిత ,హెల్త్ ఏఎన్ఎం ఆర్.ప్రేమలత, ఎ.ప్రేమలత, అంగన్వాడీ టీచర్స్ అంజలీదేవి, మణెమ్మ, ఆశా వర్కర్ జి.రమణ, పి.ఆదిలక్ష్మి, కిశోర బాలికలు పాల్గొన్నారు.

## రైతు భరోసా సంబరాలకు వెళ్తున్న రైతుల బస్సులను జండా ఊపి పంపిన ఎమ్మెల్యే బిఎల్ఆర్






**మిర్యాలగూడ నవభూమి, జూన్ 24:-** హైదరాబాద్ సచివాలయం సమీపంలో గల రాజీవ్ గాంధీ విగ్రహ ప్రాంగణంలో 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలతో రైతు భరోసా పథకం అమలు చేసి రైతులకు పెట్టుబడి సాయమందించిన సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రైతు భరోసా సంబురాలు కార్యక్రమానికి మిర్యాలగూడ ఎన్ఎస్పి రాజీవ్ స్టేడియం నుండి మంగళవారం ఉదయం బయలుదేరుతున్న రైతుల బస్సులను స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పాటయిన అతితక్కువ సమయంలోనే దేశంలోనే మొట్ట మొదటి సారి 2 లక్షల రూపాయల రైతు రుణమాఫీ చేసి రైతు ప్రభుత్వమని నిరూపించిందన్నారు. అలాగే రైతులకు పెట్టుబడి సాయంగా 9 వేల కోట్ల రూపాయలు అందించి మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుల ప్రభుత్వమని మరోసారి నిరూపించిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఆనందంతో ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్, వ్యవసాయ శాఖ ఇంచార్జి అసిస్టెంట్ డైరెక్టర్ డి. సైదానాయక్, ఎంఎఓలు, ఎఇఓలు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి మంచి పౌరులుగా ఎదగాలి

### ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి, ఎంఈఓ బాలాజీ నాయక్

**మిర్యాలగూడ నవభూమి, జూన్ 24:-** కౌమార దశ నుండే మద్యం మత్తుకు దూరంగా ఉండి క్రమశిక్షణతో విద్యనభ్యసించి మంచి పౌరులుగా ఎదగాలని వాడపల్లి సబ్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ రెడ్డి మండల విద్యాధికారి ఎం.బాలాజీ నాయక్ లు సూచించారు. మంగళవారం డ్రగ్స్ వ్యతిరేక అవగాహన వారోత్సవాలలో భాగంగా దామరచర్ల మండలం బొత్తలపాలెం గ్రామంలో లతెలంగాణ రాష్ట్ర ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు అవగాహనతో పాటు నినాదాల పోటీ (స్లోగన్స్ పోటీ) లను వాడపల్లి ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి, ఎంఈఓ బాలాజీ నాయక్ లు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డ్రగ్స్ మత్తు పదార్థాలకు అలవాటు పడితే జీవితాలు చెదిరిపోతాయన్నారు. డ్రగ్స్ అవశేషాలు కలిగిన పదార్థాలను స్వీకరించినట్లయితే శరీరం బలహీన పడిపోతుందని అవయవాలన్నీ పాడైపోయి మానసిక రుగ్మతలకు గురవుతారని ఉపాధ్యాయుల సూచనలు పాటించి జీవితాలలో సంపూర్ణ ఆరోగ్యం కలిగిన పౌరుడిగా ఎదగాలన్నారు. మద్యం, గంజాయి, కొకైన్, ధూమపానాలకు దూరంగా ఉంటూ విద్య వైపు దృష్టి సారించి సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని విద్యార్థులను కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నరహరి, ఉపాధ్యాయులు బాబ్లా, ఆయాజ్ ఖాన్ పాల్గొన్నారు




## పాడి పరిశ్రమల అభివృద్ధికి

# బ్యాంకర్లు రుణాలు అందించాలి

◆ 2025 26 ఆర్థిక సంవత్సరానికి 17.9 9 4 కోట్లతో వార్షిక బడ్జెట్ .కలెక్టర్ మహేష్ కుమార్

**అమలాపురం జూన్ 24.(నవ,భూమి ప్రతినిధి).** అంబేద్కర్ కోనసీమ జిల్లా స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ నందు కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా సంప్రదింపుల కమిటీ (డీసీసీ), (డీ ఎల్ ఆర్ సి). జిల్లాస్థాయి సమీక్ష సమావేశాలు నిర్వహించారు ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ పశుసంవర్ధక శాఖ ద్వారా పాడి పరిశ్రమ అభివృద్ధికి బ్యాంకర్లు సమన్వయంతో గేదెలు ఆవులు నిర్వహణ కొరకు రుణాలు సమృద్ధిగా అం దించాలని కోరారు. స్వయం సహాయక సంఘాల డిపాజిట్ నిధులు వారి యొక్క ఆర్థిక అవసరాలకు విని యోగించుకునేందుకు బ్యాంకర్ల అవకాశం కల్పించాలని సూచిం చారు. టిడ్కో రుణాలు మూడు ప్రాజెక్టులకు పూర్తిస్థాయిలో అందిం చాలని సూచించారు. సిడ్బి ద్వారా స్వయం ఉపాధి కొరకు ఫుడ్ ప్రాసెసింగ్ ప్రాజెక్టులకు రుణాల కల్పన చేయా లన్నారు బ్యాంకర్ల సమావేశాలకు ప్రభుత్వ పథకాల అమలు తీరుతనులపై పూర్తి అవగాహన ఉన్న బ్యాంకు అధికారులు మాత్రమే హాజరయ్యేలా ప్రాంతీయ మేనే లజర్లు ప్రత్యేక చొ రవ తీసుకోవాలన్నారు. రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను సమర్థవం తంగా అమలు చేయాలని అర్హులందరికీ రుణాల కల్పన, ఆర్థిక అక్షరాస్యత పై అవగా హన పెంపొందిస్తూ జిల్లాను మొదటి స్థానంలో నిలపాలని ఆయన సూచించారు 2025- 26 ఆర్థిక సంవ త్సరానికి ప్రాధాన్య రంగానికి రూ.15,472 కోట్లు, మిగిలిన రంగాలకు రూ 2,523 కోట్లు కేటా యించడం జరిగింద న్నారు. రుణ ప్రతిపాదన లు బ్యా%శీ%కుల వారీగా లక్ష్యాలు చేరుకునేందుకు కృషి చేయాలన్నారు ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త లక్ష్య సాధనలో కీలక భాగ స్వాములు కావాలనీ వినియోగదారుణ్ని ఉత్పత్తిదారునిగా చేసే పీఎం సూర్యఘర్ విస్తృత అవగాహన కల్పించాల న్నారు.ప్రజా సంక్షేమం, ఆర్థిక ప్రగతి సమగాభి వృద్ధి లక్ష్యంగా ప్రభు త్వాలు అమలుచేస్తున్న పథకాలు, కార్యక్రమాల ను విజయవంతం చేయడంలో బ్యాంకర్ల పాత్ర కీలకమన్నారు.. ఈ ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదించిన రూ. 17,994 కోట్ల వార్షిక ప్రణాళిక లక్ష్యాలను పూర్తిస్థాయిలో చేరుకు నేందుకు బ్యాంకులు కృషిచేయాలన్నారు. ఈ సమావేశంలో2025-26 వార్షిక ప్రణాళికను ఆవి ష్కరించారు.. అనంతరం జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ కేశవ వర్మ గత ఆర్థిక సంవ త్సరానికి నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనలో వివిధ బ్యాంకుల పాత్ర, బ్యాం కింగ్ రంగానికి సంబం ధించిన కీలక సూచికల్లో ప్రగతి, ప్రభుత్వ పథకాల కు సంబంధించి బ్యాంక్ లింకేజ్ రుణాలు, ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాలు తదితరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. 2025-26 ఆర్థిక సంవ త్సరానికి వ్యవసాయ రంగానికి రూ.11,934 కోట్లు, ఎంఎస్ఎంఈ రంగానికి రూ. 2,871 కోట్లు రుణ లక్ష్యాలను ప్రతిపాదించినట్లు తెలిపారు. గతంలో కంటే ప్రణాళిక లక్ష్యాల సాధ నలో బ్యాంకులు మంచి ప్రగతి కనబరచాలని సూచించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం లోనూ గతంలో మాదిరిగా బ్యాంకులు మరింత కీలకంగా వ్యవహరించి లక్ష్యాలను చేరుకునేం దుకు కృషి చేయాలన్నా రు. వినియోగదారుడిని ఉత్పత్తిదారునిగా మార్చే, పర్యావరణ హిత ఆర్థిక వృద్ధి చోదక పీఎం సూర్య ఘర్ పథకం పై పెద్ద ఎత్తు న అవగాహన కల్పించాల ని, లక్ష్యాల మేరకు లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయాలన్నా రు. ప్రధానమంత్రి ముద్ర యోజన స్టాండప్ ఇండి యా, ప్రధానమంత్రి ఉపాధి కల్పన, పీఎం




విశ్వకర్మ యోజన తది తర పథకాల ద్వారా చివరి మైలురాయి వరకు లబ్ధిని చేకూర్చేలా బ్యాం కులు మద్దతు అందించా లని సూచించారు. ఏపీ టిడ్కో ప్రత్యేకంగా దృష్టి సారించి లబ్దిదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుం డా చేయూత నందిం చాలన్నారు. ముఖ్య మంత్రి ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త లక్ష్యాలు నెరవేరాలంటే బ్యాంకుల మద్ధతు చాలా ముఖ్యమన్నారు. వికసిత భారత 2047, స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలు నెరవేరా లంటే బ్యాంకుల భాగ స్వామ్యం చాలా ముఖ్యమని జిల్లాలో వినూత్న ఆలోచనలతో ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త కింద పారిశ్రామిక యూనిట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఇందుకు బ్యాంకులు లబ్దిదారులు కు అవసరమైన రుణాలు మంజూరుచేయాలన్నారు స్పీడ్ ఆఫ్ రూయింగ్ బిజినెస్ స్పూర్తితో త్వరితగతిన దరఖాస్తు లను పరిష్కరించాలని సూచించారు. ఈ ఏదాది స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ.1,237 కోట్ల మేర జీవనోపాధి రుణాలు మంజూరు జరుగు తున్నందున వాటిని సద్వినియోగం చేసుకు నేలా మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేలా జిల్లా అధికార యంత్రాంగం కృషిచే స్తోందని, ఇందులో బ్యాంకులు కూడా భాగ స్వాములై 100 శాతం లక్ష్యాల సాధన దిశగా కృషిచేయాలన్నారు. సేంద్రియ వ్యవసాయానికి ఉన్న ప్రాధాన్యతను దృష్టిలో ఉందుకొని రైతులకు రుణాలు మంజూరు చేయాల న్నారు. జిల్లా స్థూల విలున జోడింపును పెంచేందుకు పశు సంవర్ధక, కొబ్బరి కోకో ఉద్యాన రంగాల్లో మంచి అవకాశాలున్నాయన్నారు. ఉపాధి హామీ పథకం అనుసంధానంతో ప్రతి గ్రామంలోనూ పెద్దఎత్తున ఉద్యాన పంటల సాగు దిశగా రైతులను ప్రోత్స హిస్తున్నట్లు తెలిపారు. ఉపాధి సృష్టితోపాటు పశు ఉత్పాదకతను పెం చేందుకు పాడి రైతులను పారిశ్రామిక వేత్తలుగా తీర్చి దిద్దేందుకు జాతీయ లైవ్ స్టాక్ మిషన్ పథకా న్ని సద్విని యోగం చేసుకునేలా ఆర్థిక చేయూతతో ప్రోత్సహిం చాలన్నారు. రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ జోగుళ్ళ వేగేశ్వరరావు మాట్లాడుతూ రూ 14, లక్షల 60 వేల డ్వాక్రా నిధులు దుర్వినియోగంపై ఆరా తీయగా సంబంధిత ఎస్బిఐ అధికారులు సమాధానం ఇస్తూ 16 మంది డ్వాక్రా సంఘాలకు నిధులు మంజూరు సందర్భంలో బీమా సౌలభ్యం కలిగించడం జరిగిందని మూడు నెలల కాలువలో తిరిగి సంఘా లకు ఆయా నిధులు జమ చేయడం జరుగు తుందని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా 2025- 26 పొటెన్షియల్ వార్షిక క్రెడిట్ ప్లాన్ ను ఆవిష్క రించారు. ఈ కార్యక్ర మంలో ఆర్బిఐ జోనల్ అధికారి గిరిధర్, యు బి ఐ రీజినల్ మేనేజర్ రంగయ్య నాయుడు, జిల్లా స్థాయి అధికారులు బ్యాంకర్లు పాల్గొన్నారు.

## చేపల వేటకు ఆటంకంగా ఉన్న ఈపురుపాలెం కాల్వలో

# అడ్డురాళ్లను తక్షణమే తొలగిస్తాం



**బాపట్ల - నవభూమి :** చేపల వేటకు ఆటంకంగా ఉన్న ఈపురుపాలెం కాల్వలో అడ్డురాళ్లను తక్షణమే తొలగిస్తామని, మత్స్యకారుల సమస్యలు పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. కాల్వను పూడ్చడానికి వేసిన రాళ్ళను తొలగించాలంటూ చేపల వేట నిలిపివేసి ఆందోళన నిర్వహిస్తున్న 9 గ్రామాలలోని మత్స్యకార ప్రతినిధులను కలెక్టర్ పిలిపించి అత్యవసర సమావేశం నిర్వహించారు. ఆ గ్రామాలలోని మత్స్యకారుల సమస్యలపై స్థానిక కలెక్టరేట్ లో మంగళవారం ఆయన సుదీర్ఘంగా చర్చించారు. తదుపరి మత్స్యకారుల సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తామన్నారు. ఈపురుపాలెం కాల్వ సముద్రంలోకి కలిసే చోట చేపల వేట నిషేధం ప్రకటించకముందు ఎలా ఉందో ప్రస్తుతం నీటి ప్రవాహం సాగేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ప్రకటించారు. 2,500 బోట్లపై 20 వేల కుటుంబాలు ఆధారపడి చేపల వేటతో జీవనం సాగిస్తున్నాయన్నారు. ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన కాల్వ దారిని మళ్లించడానికి ఒక వ్యక్తి 500 టన్నుల ఇసుకను తొవ్వారని చెప్పారు. దీంతో పడవల రాకపోకలు నిలిచిపోయాయన్నారు. సముద్ర తీరం వద్ద వేసిన రాళ్ల వలన పడవల అడుగుభాగం దెబ్బతింటున్నాయని చెప్పారు. ఏడాదిన్నర క్రితం జరిగిన సంఘటనపై మత్స్యకారులు ఇప్పుడు ఆందోళన చేస్తున్నారని వివరించారు. వారి జీవనోపాధికి ఎలాంటి సమస్య రాకుండా చట్ట ప్రకారం అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. కాల్వ సమీపంలో ఉన్న పట్టాదారుడు ఆ కాల్వను పూడ్చడం, వరద నీరు దిగువకు వెళ్లకుండా అడ్డుకోవడంపై కలెక్టర్ ఆరా తీశారు. తొమ్మిది గ్రామాలలోని మత్స్యకార కుటుంబాల జీవనోపాధికి సంబంధించిన కాల్వను పూడ్చడంపై విచారిస్తామన్నారు. కాల్వలో వరద ప్రవాహాన్ని అడ్డుకునేలా పూడ్చడంపై కమిటీని నియమిస్తున్నట్లు ప్రకటించారు. ఆ కమిటీలో ఆర్డీవో, భూగర్భ గనులు, జల వనరులు, కాలుష్య నియంత్రణ మండలి, డీఎస్పీ, మత్స్య శాఖ అధికారులు, మత్స్యకార నాయకులు ఉంటారన్నారు. నెల రోజుల్లో సమగ్ర విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని సంబంధితశాఖల అధికారులను ఆదేశించారు. ముందుగా సమగ్ర సర్వే నిర్వహించాలని, తీర ప్రాంతం పర్యావరణాన్ని కాపాడాలన్నారు. ఆక్రమించినట్లు తేలితే సీఆర్ జెడ్ చట్టం ఉల్లంఘన కింద చర్యలు తీసుకుంటామన్నారు. అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన కాల్వ యథాతదంగా ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. మత్స్యకారులపై నమోదైన కేసులు తొలగిస్తామని హామీ ఇచ్చారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లడానికి ఆటంకంగా ఉన్న అన్ని పరిస్థితులను సరి చేస్తామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. బోట్ల రాకపోకల పునరుద్ధరణకు చట్ట ప్రకారం అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. సి ఆర్ జెడ్ చట్టాన్ని ఉల్లంఘిస్తే వారిపై తక్షణమే కేసులు నమోదు చేసి క్రిమినల్ చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు సంయుక్తంగా సర్వే, విచారణ, దర్యాప్తు చేస్తామన్నారు. అన్ని పరిస్థితులను సాయంత్రంకల్లా అదుపులోకి తెస్తామన్నారు. మత్స్యకారులు సహకరించాలని కోరారు. ఈపురుపాలెం కాల్వను పూడ్చడంపై విచారించి బాధ్యులపై చర్య తీసుకోవాలని మత్స్యకార ప్రతినిధులు రాజశేఖర్, నాగార్జున, ఆర్ ఎం శీలం కోరారు. కొందరు వ్యక్తులు స్వలాభం కొరకు తీర ప్రాంతాలను ఆక్రమిస్తున్నారని లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఘటనకు సంబంధించిన సమస్యలపై జిల్లా కలెక్టర్ కు మత్స్యకార ప్రతినిధులు వినతి పత్రాలను అందించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, ఆర్డీవో పి గ్లోరియా, అనుబంధ శాఖల అధికారులు, మత్స్యకార ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు

# కార్యకర్తలు సన్నద్ధం కావాలి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్






**మిర్యాలగూడ నవభూమి, జూన్ 24:-** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తల సన్నద్ధం కావాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ కోరారు. మిర్యాలగూడ మండలం యాదగిరిపల్లి గ్రామంలోని ఎస్ఎన్డి ఫంక్షన్ హాల్ లో జరుగుతున్న సిపిఎం నియోజకవర్గ స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ నిర్మాణంపై సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి తో కలిసి ఆయన బోధించారు. మధ్యాహ్నం జాతీయ మహాసభల ముసాయిదా తీర్మానంపై రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్ బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సమస్యలు ఎన్నికలు నిర్వహించడంలో విఫలమైందన్నారు. ఎన్నికల నిర్వహించాలని హైకోర్టు సూచించిన కాలయాపన చేస్తుందని ఆరోపించారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయని ఎర్రజెండా కార్యకర్తలు ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేయాలని కోరారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం పోరాటాలు చేయాలన్నారు. సమస్యలతో పాటు వర్గ పోరాటాలు చేయాలన్నారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి చైతన్య పరచాలన్నారు. గ్రామస్థాయిలో పార్టీ శాఖలను బలోపేతం చేయాలని కోరారు. కార్యకర్తలకు రాజకీయ చైతన్యం తీసుకువచ్చేందుకు ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమానికి ప్రిన్సిపాల్ గా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు వ్యవహరించగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా నాయకులు రవినాయక్, డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు, శశిధర్ రెడ్డి, వినోద్ నాయక్, సీతారాములు, వరలక్ష్మి, పరశురాములు, రొండి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## విద్యార్థులు లేక రెండేళ్ల క్రితం ప్రాథమిక పాఠశాల మూత

### నేడు పది మంది విద్యార్థులతో బడి గంట మోత



**మిర్యాలగూడ నవభూమి జూన్ 24:-** మిర్యాలగూడ మండలం రుద్రారం ప్రాథమిక పాఠశాలలో గత రెండు సంవత్సరాలుగా విద్యార్థులు ఎవరు చేరక పోవడంతో మూత పడింది. మూత పడ్డ పాఠశాలలో పదిమంది విద్యార్థులు చేరడంతో పునఃప్రారంభమైంది, బడి గంట మోగింది. పది మంది విద్యార్థులతో మంగళవారం పాఠశాలను ప్రారంభించామని మండల విద్యాధికారి ఎల్. బాలునాయక్ తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా ఈ పాఠశాలలో నమోదు శాతం సున్నా ఉందని, ప్రస్తుతం విద్యార్థులు చేరడంతో పాఠశాలకు ఒక ఉపాధ్యాయుడిని కేటాయించడం జరిగిందనీ ఆయన తెలిపారు. మధ్యాహ్న భోజన ఏజెన్సీని నియమించామని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని మౌలిక వసతులు కలిగి ఉన్నాయన్నారు. మంచి విద్యార్హత కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారు. తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు వేణుధర్, సిఆర్పి నరసయ్య, గ్రామ యువకులు, అంగన్వాడి టీచర్ పాల్గొన్నారు

## గంజాయి,మత్తుపదార్థాల నియంత్రణపై అవగాహన

**రామకృష్ణాపూర్-నవభూమి** గంజాయి, మత్తుపదార్థాల నియంత్రణ పై స్థానిక తవక్కల్ పాఠశాల విద్యార్థులకు మంగళవారం పట్టణ అదనపు ఎస్ఐ లలిత ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి వారి విద్యార్థి దశనుండే మత్తుపదార్థాల వలన ఏర్పడే దుష్ఫలితాల కోసం తెలుసుకోవాలనీ సూచించారు. వాటి బారినపడిన వారికీ మత్తుపదార్థాల వలన కలిగే నష్టాలను వివరించారు.పిల్లలు మత్తుపదార్థాల బారినపడకుండా తల్లితండ్రులు వారి పిల్లలపట్ల తీసుకోవలిసిన చర్యలు,ముఖ్యంగా యువత చెడు వ్యసనాలతో పెడదారి పట్టకుండా స్వీయనియంత్రణ ఎలా కలిగి ఉండాలనే అంశాలను వివరించారు.అనంతరం పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, చిత్రలేఖనం కార్యక్రమాలు చేపట్టారు. గంజాయి, డ్రగ్స్ మత్తుపదార్థాలను సేవించడం, అమ్మడం లాంటి చట్టవ్యతిరేక పనులు చేయవద్దని విజ్ఞప్తి చేసారు.పోలీసులు ఉన్నదే ప్రజారక్షణ కోసమని,ప్రజలు కూడ శాంతిభద్రతలకు విఘాతం కలిగించే పనులు చెయ్యకుండా పోలీసులకు సహకరించాలనీ కోరారు.ఈ కార్యక్రమం ఏ ఎస్ఐ వెంకన్న, హెడ్ కానిస్టేబుల్ సత్తయ్య, బ్లూ కోల్ట్ సిబ్బంది సురేష్, సునీల్ తవక్కల్ పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

